ప్రెసిడెంటు అస్థమా
పోగొట్టి లయిటు
ఉపయోగించుడు:
అది రోగులను అశ్వాసి
దయుట గార; మెండు
అండ్ల కిటికి చల్లదనమును
యివ్వగలదు
రతోడ్ ట్రేడింగ్ కంపెనీ,
మాన్యుఫాక్చరింగ్ కెమిస్ట్స్:
21: తుంబింగం రోడ్, పాకారుపేట – మదరాసు.

ఆంధ్రపత్రిక.

ఉత్తమమైన రకము! చౌకధర!!
నిప్పు పెట్టెలు
మంచికమ్మనుతో "స్టాండర్డు" మరియు "గా" బ్రాండు నిప్పుపెట్టెలు చౌక రేట్లలో దొరకును. కొలది ఏజెన్సీలు మాత్రమే ఖాళీగా వున్నవి. వివరములకు
STANDARD MATCH INDUSTRIES LTD., MYSORE.

The Andhra Patrika, Madras, } Regd No. 1118 Vol 34 No 67 WEDNESDAY 18th JUNE 1947 వెల ఒకఅణా { Founder: K. Nageswara Rao

కాంగ్రెస్, ట్రూమన్ ఘర్షణ

పన్నులతగ్గింపుకై శాసనసభ ఆమోదించినబిల్లుమీద అధ్యక్షుని 'వీటో' ప్రయోగం

వాషింగ్టన్, జూన్ 16: అమెరికా సంయుక్తరాష్ట్రాల పన్నుల మొత్తంలో దాదాపు 400 కోట్ల డాలర్లు తగ్గిస్తూ కాంగ్రెసువారు ఆమోదించిన బిల్లును అధ్యక్షుడు ట్రూమను ఇవ్వాళ "వీటో" అధికారంతో త్రోసివేశాడు.

కాంగ్రెస్‌తో అధ్యక్షుడు ట్రూమన్ ఘర్షణపడడానికి ఇదే ప్రథమపర్యాయం. ఈ బిల్లు శాసనం కావాలంటే, దీన్ని తిరిగి కాంగ్రెస్ సభలో ప్రతిపాదించి, అనుకూలంగా మూడింట రెండువంతుల వోట్లు సంపాదించాలి. ఈ బిల్లు ప్రతిపాదనకు కారకులైన రిపబ్లికనులు అన్నిటిలో సంపాదించగలరుగదా అన్నది చాలా సందేహంగా ఉన్నది.

ఈసందర్భంలో అధ్యక్షుడు ట్రూమన్ ఇట్లా అన్నాడు:—

"మన మిప్పుడు పరిణామకాలంలో ఉన్నాము. ఏ నిమిషంలో ఏది ఎట్లా ఉండేదీ చెప్పలేము. యుద్ధంనాటి బాధ్యతలు ఇప్పటికీ మనపై తత్తిపచాలా ఉన్నాయి. ఇప్పుడు దేశంలో ఎక్కువమందికి ఉద్యోగాలు, ఎక్కువజీతాలూ ఎక్కువ ధరలు అవసరంగా ఉన్నాయి. వీటన్నిటికీ ప్రభుత్వాదాయం అధికంగా ఉండాలి. అదీగాక మనదేశప్రజలందాదాపు 265,000,000,000 డాలర్లు ఉన్నది. దాన్ని తీర్చడానికి ఏటా కొంతమైకం వెళ్లాలి. అందుచేత ప్రభుత్వాదాయం ఇప్పుడు తగ్గడానికి వీల్లేదు.

ఇప్పటిబిల్లు సూచిస్తున్న విధంగా ఆదాయపుపన్ను తగ్గడంవల్ల ఆర్థికమాంద్యం రాదనే వాదన యుక్తంగాదు.

న్యాయంగా చూస్తే మన సుంకాల విధానాన్ని పూర్తిగా మార్చివేయవలసిన తరుణమిది. అటువంటి కార్యక్రమం తీర్థకాళ్యదయానికి తప్పక తోడ్పడుతుంది."

అధ్యక్షుడు ట్రూమన్ వీటో అధికారం ఉపయోగించి ఈ బిల్లును తోసివేయడం 'కేవలం దుష్టరాజనీతి' అని రహదారుల సంఘాధ్యక్షుడు హెరాల్డ్ నట్‌సన్ అన్నాడు. ఏమైనాసరే వీటోను తోసివేసి బిల్లు నెగ్గేటట్లు చూడాలని కాంగ్రెస్‌ను ఆయన హెచ్చరించాడు.

'ప్రభుత్వాలకు బుద్ధి చెప్పే ఆయుధం సత్యాగ్రహం'

జార్జి బెర్నార్డు షా అభిప్రాయం

[ఇండియన్ ప్రెస్ ఆసోసియేషను]

లండన్, జూన్ 16: "ప్రభుత్వాలు బుద్ధి కలిగి ప్రవర్తించేటట్లు చేయడానికి మామూలు మనిషికి ఉండే ఆయుధం సత్యాగ్రహం." అని జార్జి బెర్నార్డ్ షా ప్రపంచ సమస్యలపై ప్రసంగిస్తూ ఐ. పి. ఎ. విలేఖరితో అన్నాడు.

భారతసమస్యను గురించి షా ఇలా చెప్పాడు: "గాంధి, నెహ్రూ, జిన్నా, మౌంట్‌బాటనూ బొంబయి, లాహోరు, కలకత్తా, సరిహద్దురాష్ట్రం మొదలైన ప్రాంతాల్లో ఒకర్నొకరు చంపుకోవడానికి ప్రయత్నంచేస్తున్న నామరూపాలు అంటూ ఏమీ లేని 'కొత్తకిస్కాయి'-వీరు కొన్ని వేలమంది ఉంటారు-మాత్రం బ్రిటిష్‌వారు భారతదేశంనుండి వైదొలగాలని వాస్తవంగా వాంఛిస్తున్నారు. బ్రిటిష్‌వారు పోతున్నారా లేదా అనేది వీరికి మాత్రమే పట్టింది. తమకు ఏదో శ్రద్ధ ఉందనిచెప్పుకొనే ఇతరులకు మాత్రం ఏది ఎట్లా పోయినా, ఏమైనా అంతగా పట్టదు."

హెన్రీ వాలెస్ ఇటీవల చేస్తున్న ప్రచారంగురించి బెర్నార్డ్ షా ఇలా అన్నాడు: "హెన్రీ వాలెస్, అటు అమెరికాకూ ఇటు యూరప్‌కూ కూడా ఎంతో సేవచేస్తున్నాడు. వచ్చేసంవత్సరం ఆయన అమెరికా అధ్యక్షుడుగా ఎన్నికాతాడని ఆశిస్తున్నాను."

దేశవిభజనసమస్యల పరిశీలనకు కేంద్రమంత్రివర్గ ఉపసంఘ స్థాపన

రాష్ట్రశాసనసభల నిర్ణయంతేలగానే ప్రత్యేక విభజనసంఘం ఏర్పడవచ్చు

['ఆంధ్రపత్రిక' విలేఖరి]

న్యూఢిల్లీ, జూన్ 16: రాష్ట్ర, దేశవిభజన కార్యకలాపాలు అతి చురుగ్గా సాగుతూ ఉన్నవి. విలంబనం ఏమాత్రం జరిగినా పరిస్థితులు విషమిస్తవేమో అనే భయంతో వైస్రాయి లార్డ్ మౌంట్‌బాటన్ తన సిబ్బందిచేత అహోరాత్రాలు పని చేయిస్తున్నాడు. వైస్రాయిగా ఉన్నరోజుల్లో లార్డ్ వేవెల్ కూడా ఈ విధంగానే పనిచేసిఉంటే మే 16 వ తేదీ పథకం బ్రతికేదేమో అని ఇప్పటికీ కొందరు అనుకుంటున్నారు.

లార్డు మౌంట్‌బాటన్ ఈరోజు సిమ్లానుండి తిరిగివచ్చి సాయంత్రం తన మంత్రివర్గ విభజనోపసంఘ సమావేశం జరిపారు. ఆయన సలహాదారులు లార్డు ఇస్మే, సర్ ఎరిక్ మెలివిల్లీ గార్లు సారధ్యసంఘం, సరిహద్దుసంఘం సైన్యవిభజనసంఘం పరిశీలింపవలసిన అంశముల జాబితాలను తయారుచేస్తున్నారు. ఈ జాబితాలను ఈ వారంలోనే కేంద్ర మంత్రివర్గ విభజనోపసంఘం విచారిస్తుంది. ఉపసంఘం ఆమోదించిన తరువాత ఈ జాబితాలను ఆయా ఉపసంఘాలకు అందజేస్తారు.

ఈ మాసాంతంలో విభజనసంఘ సభ్యులలో కొంత మార్పు తప్పక జరుగుతుంది. ప్రస్తుత ఈ సంఘములో వైస్రాయి, కాంగ్రెస్‌ప్రతినిధులు సర్దారు పటేల్, డా॥ రాజేంద్రప్రసాద్‌గార్లు, లీగ్‌ప్రతినిధులు లియాఖత్ అలీఖాన్, అబ్దుల్ రబ్‌నిస్తర్‌గార్లు ఉన్నారు.

విభజన విషయమై పంజాబ్, బెంగాల్ రాష్ట్ర శాసనసభలు వాటి నిర్ణయం ప్రకటించగానే, విభజన సంఘాన్ని ఏర్పాటు చేసే అధికారం భారత రాజ్యాంగ పరిషత్తుకూ, పాకిస్తాన్ రాజ్యాంగపరిషత్తుకూ సంక్రమిస్తుంది. సారధ్యసంఘంలో మంత్రివర్గ కార్యదర్శి హెచ్. యం. పటేల్‌గారూ, మిలిటరీ ఫినాన్స్‌శాఖ ఆర్థిక సలహాదారు మహమ్మదాలీగారూ, మరి కొందరు ప్రవీణులు సభ్యులుగా ఉంటారని తెలుస్తున్నది.

ఇంకా పరిపాలనా శాఖల పంపకం విషయంలో ఆయాశాఖలపై అధికారులకు రెండు రెండు ఉపసంఘాలను తక్షణం ఏర్పాటు చేయవలసిందని ఉత్తరువులు జారీ అయినట్లు తెలుస్తున్నవి. ఈ ఉపసంఘాలు ఉద్యోగుల, కనిలె, ఆస్తిపాస్తులు మొదలైనవాటి పంపకానికి సంబంధించిన వివరాలన్నింటినీ సేకరించి నివేదికలను సమర్పిస్తారు.

విభజన ఉపసంఘంలో వైస్రాయి చర్చలు

న్యూఢిల్లీ, జూన్ 16: వైస్రాయి లార్డ్ మౌంట్‌బాటన్ ఈ అపరాహ్ణం సిమ్లానుండి ఇక్కడికి తిరిగివచ్చారు. సాయంత్రము లియాఖత్ అలీఖాన్, సర్దార్ వల్లభాయ్‌పటేల్, డాక్టర్ రాజేంద్రప్రసాద్, అబ్దుల్ రబ్‌నిస్తార్, సర్దార్ బల్దేవ్‌సింగ్‌గార్లు సభ్యులుగా ఉన్న ఉపసంఘ సమావేశమును జరిపారు. ఈ సమావేశములో లెఫ్టినెంట్ జనరల్ సర్ ఆర్థర్ స్మిత్‌గారున్నూ హాజరైనారు.

ముసిలీగ్ అధ్యక్షుడు జిన్నాగారు వైస్రాయి మౌంట్‌బాటన్‌ను రేపు కలుస్తారని తెలుస్తున్నది.

కాంగ్రెస్ కార్యవర్గం ఈ అపరాహ్ణం రెండున్నర గంటలకు సమావేశమైంది. దాదాపు మూడుగంటలసేపు చర్చలు జరిగినవి. తేదీ, కాలనిర్ణయంలేకుండా సమావేశం వాయిదా పడింది.

అయాశాఖలకు ప్రత్యేక ప్రవీణ సంఘాలు

న్యూఢిల్లీ, జూన్ 16: జూన్ 3 నాటి బ్రిటిషు పథకాన్ననుసరించి జరగబోయే విభజనవల్ల వచ్చే పరిపాలనకు సంబంధించిన సమస్యలను గూర్చి సంప్రదింపులు సాగించడానికి ఇండియా ప్రభుత్వం పూర్వరంగపు ఏర్పాట్లన్నీ చేసింది.

ఇవ్వాళ రాత్రి వచ్చిన ప్రభుత్వ ప్రకటనలో ఇట్లా ఉన్నది:—

"విభజనవల్ల వచ్చే పరిపాలనా విష

(2 వ పేజీ చూడుడు)

స్వతంత్ర భారత అధ్యక్షపదవి

హరిజన బాలికకు ఇవ్వవలెనని గాంధిజీ అభిమతం

హరిజన్‌లో వ్యాసం

అహమ్మదాబాద్, జూన్ 16: "నా యిష్టప్రకారం జరిగితే, తగినటువంటి హరిజన బాలికను భారతరిపబ్లిక్‌కు ప్రథమ అధ్యక్షురాలిగా నియమిస్తాను. స్వతంత్ర భారతదేశంలో ఇంగ్లీషు తెలిసి వుండవలసిన అవసరమే లేదు. ఆమెకు పెద్ద రాజకీయములు కూడ తెలిసివుండ నక్కరలేదు. దేశంలోని నిపుణులైన రాజకీయ వేత్తలందరూ ప్రభుత్వమును నిర్వహించుటలో ఆమెకు సహాయపడగలరు" అని గాంధీజీ ప్రార్థనాంతగ సభలో ఈ మధ్య అన్నాడని డా॥ సుశీలా నాయర్ హరిజన్ పత్రికలో రాసిన వ్యాసంలో వ్రాసింది.

స్వతంత్రభారతరాజ్యాంగం ఈ సంవత్సరాంతంలోగా పూర్తవుతుంది

కొత్త రాజకీయ పరిణామాలవల్ల పరిషత్తు కార్యక్రమం మారదని రాజేన్‌బాబు ప్రకటన

[అమెరికన్ ఆసోసియేటెడ్ ప్రెస్]



న్యూఢిల్లీ, జూన్ 16: స్వతంత్రభారత రాజ్యాంగం ఈ సంవత్సరాంతంలోగా తయారైపోగలదని రాజ్యాంగ పరిషత్తు అధ్యక్షుడు డాక్టరు రాజేంద్రప్రసాద్‌గారు ప్రకటించారు. అవసరమైన జాగ్యంగాని, అన్యుల జోక్యంగాని లేకపోతే, లోగడ నిర్ణయమై ఉన్న కార్యక్రమాన్ని అనుసరించి అక్టోబరు మాసం నాటికల్లా నూతనరాజ్యాంగం తయారు కాగల దని కూడా రాజేంద్రప్రసాద్‌గారు అన్నారు.

రాజ్యాంగ పరిషత్తు ఏర్పాటుచేసిన ముఖ్య సంఘాలు తయారుచేసిన ముసాయిదాలనే పరిషత్తు సభ్యులు అనుసరిస్తారను నమ్మకంతో రాజ్యాంగ రచనా కార్యక్రమం ప్రారంభమైనదని పరిషత్తు అధ్యక్షులు వెల్లడించారు.

రాజ్యాంగపరిషత్తు జులై 14 వ తేదీ తిరిగి సమావేశము కావాలని ఇదివరికే రాజేంద్రప్రసాద్‌గారు నిర్ణయించారు. ఈ సమావేశం షుమారుగా రెండువారాలు జరుగవచ్చునని వారు అన్నారు.

నూతనరాజ్యాంగ స్వరూపాన్ని వివరిస్తూ బ్రిటిష్‌అమెరికన్ రాజ్యాంగాలకు మధ్యస్థంగా ఉంటుందనీ అమెరికారాజ్యాంగంలాగా సేటక ఫెడరల్ యూనియన్, ఉంటుందికాని కేంద్రమంత్రివర్గం మాత్రం బ్రిటిషురాజ్యాంగంలోఉన్న ఏర్పాటును అనుసరించిఉంటుందనీ రాజేంద్రప్రసాద్‌గారు సూచించారు.

రాజ్యాంగరచన అగస్టుమాసములో పూర్తిఅవుతుందనీ, తరువాత సెప్టెంబరు మాసములో రాజ్యాంగపరిషత్తు సమావేశమై ఈ రాజ్యాంగము సాయిదాను పరిశీలించి ఎక్కడైనా సవరణలు అవసరం అయ్యేపక్షంలో,

[2 పేజీ చూడుడు]

"మైసూర్ ప్రజాపరిషత్తులో పాల్గొంటుంది"

దివాన్ ప్రకటన

బెంగుళూరు, జూన్ 16: మైసూరు సంస్థానం రాజ్యాంగ పరిషత్తులో చేరడానికి నిశ్చయించుకున్నదని దివాన్ సర్ ఆర్కాటు రామస్వామి మొదలియారు గారు ఈరోజు ఇక్కడ జరిగిన పత్రికా ప్రతినిధుల సమావేశంలో తెలియజేశారు. మైసూరు సంస్థానానికి ఇరుగు పొరుగున వున్న రాష్ట్రాలు, సంస్థానాలు ఏ రాజ్యాంగపరిషత్తును ఏర్పరచినవో, ఆరాజ్యాంగ పరిషత్తుకు తమ సంస్థానం తరపున ఏడుగురు ప్రతినిధులను పంపవలసినట్లు కూడా వీరు అన్నారు.

"నరేంద్రమండలి ఏర్పాటుచేసినరాయబారాల సంఘానికీ, రాజ్యాంగ పరిషత్తు ఏర్పాటుచేసిన రాయబారాల సంఘానికీ గత ఫిబ్రవరిమాసంలో కుదిరిన ఒడంబడిక షరతులప్రకారం మైసూరు సంస్థానం విషయంలో మేమే నిర్ణయానికి వచ్చాము. స్వదేశ సంస్థానాలకు అంగీకృతమైన ఫెడరల్ రాజ్యాంగ విధానాన్ని ఈ రాజ్యాంగ పరిషత్తు తయారు చేస్తుందని ఆశిస్తున్నాను, మైసూరు సంస్థానం విషయమై జరిగే ఏర్పాట్లును, ఒప్పందాలను, ఒడంబడికలను బట్టి మా సంస్థానం పర్యవసానంగా భారత సమాఖ్యలో చేరడమో, లేక ఇరుగు పొరుగు ప్రాంతాలతో ప్రత్యేక ఏర్పాట్లనే చేసుకోవడమో ఆధారపడివుంటుంది."

గాంధిజీ-వైస్రాయి సమావేశం

న్యూఢిల్లీ, జూన్ 17: గాంధిజీ ఈ ఉదయం 10 గంటలకు వైస్రాయిని కలుసుకొని సంప్రతించాడు.

జిన్నా సంభాషణ

న్యూఢిల్లీ, జూన్ 17: జిన్నా ఈ ఉదయం వైస్రాయితో గంటన్నరసేపు సంభాషించాడు.

గాంధిజీతో ప్రకాశంగారి గోష్ఠి

న్యూఢిల్లీ, జూన్ 16: మద్రాసు మాజీ ప్రధాని టంగుటూరు ప్రకాశం పంతులు గారు ఈరోజు గాంధిజీతో సమావేశమైనారు.

పురుషోత్తమదాస్ టాండన్, జైరాందాస్ దౌలత్‌రామ్, మృదులాసారాభాయి గారలుకూడా మహాత్ముని నేడు దర్శించారు.

ఆరబ్‌జాతి ప్రజలసమ్మె

నిరాశా నిస్పృహలతోకూడిన పరిస్థితులలో పాలస్తీనా విచారణసంఘ కార్యక్రమప్రారంభం

జరూసెలం, జూన్ 16: సర్వవ్యాపితమైన అరబ్బుల సమ్మె; మస్గరు యూదులకు మరణశిక్ష మరిద్దరికి ఆజన్మకారాగార ప్రాప్తి; ఈ సంఘటనలమధ్య విశ్వరాజ్య సమితి పాలస్తీనా విచారణ సంఘంవారు ఆ పుణ్యభూమిలో తమ కార్యక్రమాన్ని యీనాడు ప్రారంభించారు.

అరబ్బులు ఈకమిటీ నియామకంపట్ల నిరసనసమ్మె చేశారు. కార్యకలాపమంతటినీ వీరు స్తంభింపజేశారు.

శిక్షింపబడిన 5 గురు దౌర్జన్యవాదులు కూడా యూదీయ దౌర్జన్యవాదుల సంస్థ ఇర్గున్ జవాయీ ల్యూమీ సభ్యులే.

ఈ 5 గురు యూదులపైనా తీర్పు చెప్పబడిన తర్వాత, పత్రికావిలేఖరులు వెళ్ళిపోవడానికి వీలులేకుండా మూడువరసలు సాయుధపోలీసులను నిలబెట్టినారు. కారణం అడుగగా, ఇది భద్రతకోసం తీసుకోబడినచర్య. వివరాలు రేపు తెలుపుతాము అని పోలీసులు చెప్పారు.

విచారణసంఘంతో అరబ్బులూ, యూదులు మధ్యవర్తులను ఏర్పరచుకోండని ఐక్యరాజ్యసమితి చేసిన విజ్ఞప్తికి రెండుపక్షాలనుండీ సమాధానాలు వచ్చినవని విచారణసంఘ కార్యదర్శి అన్నాడు. విచారణసంఘంవారు త్వరగా పనిచేయటానికి వీలుగానుండేటట్లు దేశపరిపాలనకు సంబంధించిన కొన్నిపత్రాలుకూడా వీరికి అందజేయబడినవట.

అరబ్బుల సమ్మె

19 వ పర్యాయం జరపబడుతున్న ఈ విచారణకు నిరసనసూచకంగా పాలస్తీనాలో ని 15 లక్షల అరబ్బులు సమ్మెచేసి పవిత్రభూమిలో

(2-వ పేజీ చూడుడు)

"తెనుగువారి కోర్కెలు జిన్నా కోర్కెలు లా పెరిగిపోతున్నవి"

ప్రధాని రామస్వామిరెడ్డి ఉద్ఘాటన

చెన్నపురి, జూన్ 17: తెనుగువారి కోర్కెలు జిన్నా కోర్కెలు లా పరిణమిస్తున్నాయనీ, నెల్లూరు, చిత్తూరు, చెన్నపట్నం అరవప్రాంతాలేనని, తాను తెనుగువాడే అయినా ఇటువంటి చారిత్రిక వాస్తవాలను మరచిపోలేనని, తెనుగువారి కోర్కెలు ఒక సబబు న్యాయమూ లేకుండా పెరిగిపోతున్నాయనీ చెప్పిరి.

నిన్నను కృత్తికా నక్షత్రము, ప్రధాని మానవ్రతదినమైనందువల్ల నిన్న ప్రధానితో జరగవలసిన పత్రికా ప్రతినిధుల సమావేశము నేడు జరిగెను. "స్వామిదర్శనము చేసుకొని వచ్చినారా" అని ఆంధ్రపత్రిక ప్రతినిధి ప్రధానిని కుశలప్రశ్న చెయ్యగానే ప్రధాని "తిరుపతివరకూ వచ్చి వేంకటేశ్వరుని చూడకుండా వస్తానా? మీ ఆంధ్రులు తెలుసుకుంటే దేవుడిదర్శనము గూడా కాదు." అని చెప్పిరి. తిరుపతి తెనుగురాష్ట్రములోనికే వెళ్లవలెనని ఒకరు సూచించగా "తిరు" అన్న పదము తమిళమనియు "పతి" అన్న పదము సంస్కృతమనియు, అందువల్ల తిరుపతి తమిళదేశములోనిదే అనియు ప్రధాని వాదించిరి. చిత్తూరు అన్నది చిత్తూరు అయినదనియు, నెల్లూరు అన్న పదముగూడా తమిళమే నని యు అన్నియూ తమిళులు ఏలినవే అనియూ, దానిని ఎవ్వరు కాదనగలరని యు ప్రశ్నించిరి.

చెన్నపట్నము అన్నపదము తెనుగు పదమనియు, చారిత్రికముగా ఇది తెనుగువారివనియు ఒకరు అనగా 100 కి 75 వంతులు తమిళులై ఉండగా, తెనుగువారు మద్రాసు కావలెనన్న ఎటులవచ్చునని యు, చెన్నపట్నము చుట్టుపట్ల 25 మైళ్లు పోయినజాలా తెనుగువారే నివసించుదురు, అటువంటి సందర్భంలో

(2-వ పేజీ చూడుడు)

స్టాండర్డు జనరల్ అస్యూరెన్సు కం॥ లి॥
విశ్వభారతి ఇన్సూరెన్సు కం॥ లి॥
దీపక్ జనరల్ ఇన్సూరెన్సు కం॥ లి॥
సమిష్టి మద్రాసు బ్రాంచి, 378 యాన్‌స్లనేక్, మద్రాసు
అన్ని రకముల మోటారు కార్ల ఇన్సూరెన్సు చేయబడును
మద్రాసు రాజధానిలో సమర్థత గలిగిన ఛీఫ్ ఏజంట్లు కావలెను.
గ్యారంటీ వ్యాపారము ఇవ్వగలిగినవారే దరఖాస్తులు పంపుకొనవలెను.
నండూరు రామకృష్ణారావు, అసిస్టెంటు బ్రాంచి మేనేజరు.
టి. యస్. ముత్తుస్వామి, బ్రాంచి మేనేజరు.

సర్వజిత్ సం॥ జ్యేష్ఠ బ॥ చతుర్దశి
1947 సం॥ జూన్ 18 బుధవారం
బు॥ నక్షత్రం ఉ॥ 6 27 వ్యం॥ తె॥ 2 54 తో ప॥ 10.24 వర్జ్యం ప॥ 3 22 ల 4 47 కు.
ఆషాఢమాసము
శు॥ ప్రథమ జూన్ 19 గురువారం
గు॥ ప్రథమ రా॥ 11.12 మృ॥ ఉ॥ 7-39 వర్జ్యం ప॥ 3-3 ల 4-27 కు

ఆంధ్రపత్రిక
సర్వజిత్ సం॥ జ్యేష్ఠ బ॥ చతుర్దశి
బుధవారము

గ్రామస్వరాజ్యము

భారతదేశము సంపూర్ణ స్వాతంత్ర్యమును పొందినపిమ్మట దేశమున పంచాయతీరాజ్యము ఏర్పడునని; స్వతంత్ర భారతదేశము కార్మిక కర్షక రిపబ్లికుగా ఉండునని కాంగ్రెసు నాయకులు హామి నిచ్చిరి. నూతన రాజ్యాంగరచనా కార్యక్రమమును నిర్వహించుచున్న రాజ్యాంగ పరిషత్తు తొలి సమావేశమున చేసిన లక్ష్యతీర్మానము ఇందుకు అనుకూలముగనే యున్నది స్వతంత్ర భారత రాజ్యాంగము రిపబ్లికు పద్ధతిని యుండును. ప్రజాస్వామిక రిపబ్లికుగ స్వతంత్ర భారతదేశమును స్థాపింపవలెనని కొందరు సూచించగా 'రిపబ్లికు'లోనే ప్రజాస్వామికము ఇమిడియున్నదని తీర్మానమును ప్రతిపాదించిన పండిట్ నెహ్రూ బదులుచెప్పెను. రాజ్యాంగము ప్రజాస్వామికమైనా, రిపబ్లికు అయినా లేక ప్రజాస్వామిక రిపబ్లికు అయినా, అది దేశీయముగ, భారత సంస్కృతి, సంప్రదాయములకు తగినట్లుగ నుండవలెనని పరిషత్తు అధ్యక్షుడు సూచించెను. లక్ష్యతీర్మానమును సమర్థించుచు ఉపన్యసించిన ప్రముఖులు కూడ ఇదేభావమును వెల్లడించిరి.

మన సంస్కృతి, మన సంప్రదాయము, మన నాగరికత గ్రామీణము. మనకు గ్రామములె సాంఘికాంగములు. భారత ప్రజానీకమునకు సమష్టి దృక్పథము అలవడుటకు మన ప్రాచీన గ్రామ వ్యవస్థలే కారణము. ఆ వ్యవస్థ చితికి పోవుటతో ఆ సమష్టి దృక్పథము పోయి ఎవరికి వారై విభక్త జీవితములకలవడిరి. మద్రాస్ స్థానిక స్వపరిపాలనా శాఖామాత్యులు కల్లూరి చంద్రమౌళిగారు క్రిందటి శనివారము తమ గ్రామ పంచాయితీ బిల్లు విషయమై పత్రికా విలేఖరులతో ముచ్చటించుచు తెలిపినట్లు బ్రిటిష్ పరిపాలనా ఫలితముగ మన గ్రామములందలి కట్టుబాటుపోయి "గ్రామ పంచాయితీలు కక్షులకు ఆలవాలమై నిర్వీర్యమై ఏమియు చేయలేకున్నవి." బ్రిటిష్ పరిపాలన అంతరించి పోనున్న ఈ సమయమున వెనుకటి వ్యవస్థను ఆధునికావసరములకు తగినట్లుగ సంస్కరించి పునరుద్ధరించుట అత్యావశ్యకము.

బ్రిటీషు యుగారంభమునకు పూర్వము భారత రాజ్యాంగమునకు గ్రామములె ప్రాతిపదికగ నుండి, గ్రామీణులకు సంబంధించిన సమస్త వ్యవహారములను నిర్వహించుచుండెడివి. ఆ గ్రామ [illegible] అధికారములు ఉండెడివి. ప్రజలనుండి పన్నులను వసూలుచేసి తమ భాగము పోను శేషమును కేంద్రాధికారికి పంపుటేగాక, గ్రామస్థులలో ఎవరెంత పన్ను చెల్లించవలెనో, ఏది న్యాయమో నిర్ణయించు అధికారము కూడా ఈ పంచాయతీలకు గలదు. దాదాపు అన్నివ్యవహారములు ఉమ్మడిగనే జరుగుచుండెడివి. గ్రామస్థులకు 'చదువు సంధ్యలు' చెప్పించుట మొదలు సాగు సౌకర్యములు కలిగించుట వరకు పంచాయతీలె నిర్వహించుచుండెను. ప్రజలలో సమష్టి భావము పెంపొంది, గ్రామములు శుభప్రదముగను, ప్రజలు సుఖులుగను ఉండుటకు అవకాశముండెను. ప్రతి గ్రామము దాదాపు స్వయం సమృద్ధముగను స్వయంపోషకముగను నుండెడివి.

అప్పటి ఆ గ్రామ స్వరాజ్య పద్ధతిని తిరిగి నెలకొల్పవలెనని కాంగ్రెస్‌వారు చాలా కాలముగ ఆందోళన చేయుచుండిరి. పరిపాలనాధికారము, శాసనాధికారము లభించినప్పుడు తమ సంకల్పములకు ప్రత్యక్ష స్వరూపమును కలిగించుటకు పూనుకొనుట హర్షింపతగినదే. సంయుక్త రాష్ట్రముల ప్రభుత్వమీ మధ్యనే గ్రామపంచాయతీల శాసనము చేసినప్పటికి, 'పంచాయత్ ఖర్చు' అంటు ప్రతిగ్రామమును ఒక సంస్థను నెలకొల్పి దాని ద్వారా గ్రామీణుల అవసరముల తీర్చుటకు ప్రయత్నించుచుండెను. ఈ ప్రయత్నము ఫలించినదనియే చెప్పవచ్చును.

మన రాష్ట్రమున కూడ ఇట్టి గ్రామపంచాయతీల స్థాపింపవలెనని కాంగ్రెసు మంత్రివర్గము 1937 లోనూ, తిరిగి 1947 లోనూ ప్రయత్నించినది. ఆ ప్రయత్నములు ఫలించుతరుణము వచ్చినదని స్థానిక స్వపరిపాలనా శాఖామాత్యుడు శ్రీ కల్లూరి చంద్రమౌళిగారి గోష్ఠి తెలుపుచున్నది. గ్రామపంచాయతీల నే విధముగ పునరుద్ధరింపదలచినది వివరించుచు షరుతులు నివేదించిరి గతమాసము మద్రాసులో జరిగిన గ్రామపంచాయతీల సభ సిఫార్సులను వీరు దాదాపు అంగీకరించిరి. ఒక్క తాలూకా, జిల్లా కమిటీల నిర్మాణము విషయమున మాత్రము మంత్రిగారు మహాసభ సూచనలను త్రోసివేసిరి. కాని ఆ కమిటీల నిర్మాణము విషయమై తామింకను ఒక నిర్ధారణకు రాలేదని చెప్పిరి అయితే ఈ సందర్భమున చెప్పిన సంగతులనుబట్టి వీరు పంచాయతీ సూత్రమును గ్రామపాలి మేరలదాటిన పిమ్మట అనుసరింపదలచలేదని మాత్రము స్పష్టమగుచున్నది.

'గాంధేయ రాజ్యాంగం' రచయిత అగర్వాలాగారు గ్రామము మొదలు మొత్తము దేశమువరకు ఈ పంచాయతీ పద్ధతినే అనులు చేయవలెనని సూచించిరి. భారత దేశమున పంచాయతీరాజ్య మేర్పడునని గాంధీజీ ప్రకటించుటలో వారిభావముకూడ అదే అయి ఉండవచ్చును మంత్రిచంద్రమౌళిగారు వెల్లడించిన ప్రతిపాదనలపై సమగ్రముగ విమర్శచేయుట సాధ్యము గాదు. వారు తమ ఆలోచనలను, భావములను అతి వాస్తవిక ధోరణిలో వివరించిరి. అందుపై రాగల విమర్శల పరిశీలించి, యోగ్యమైనవి ఆదరణీయమైనవీ అయిన సూచనల అంగీకరించి ఆ ప్రకారము తమ బిల్లును తయారు [illegible] యుదుమని విన్నవించిరి. వారి ప్రతిపాదనల బాగోగులెట్లున్ననూ ప్రస్తుత పంచాయితీల అధోగతి స్థితికి, ఆ సంస్థలకు ఎక్కువ అధికారములు లేకపోవుటేనని వారు చెప్పినకారణము సబబైనదికాదు పంచాయితీలకు అదనపు అధికారము లిచ్చుటతో గ్రామములు స్వర్గధామము లగునని వారు భావించుచుండిన వారు అసలు కారణమును గ్రహింపలేదనియె చెప్పవలెను. గ్రామజీవితము ఇంత అధ్వాన్నముగ నుండుటకు కారణము వెనుకటి సమష్టి జీవిత పద్ధతి, అవిభక్త కుటుంబములు పోయి వ్యష్టి జీవితము విభక్త కుటుంబములు ఏర్పడి ఎవరికివారై పోవుటే కారణము. పంచాయితీలకు ఎక్కువ అధికారము లిచ్చుట ద్వారా ఆ ఉత్తమ వ్యవస్థలు అకస్మాత్తుగ ఉద్భవించవు. అవి ఏర్పడక పంచాయితీలకు విస్తృతాధికారములు లభించినను ప్రయోజనములేదు. మంత్రిగారి దృక్పథమే పూర్తిగ మార్పు చెందవలెను.

ప్రతిగ్రామమునకు ఒక పంచాయతీ ఉండవలెననీ, ఒకే పంచాయతీ ఉండి, అడవులు, సాగుతదితర వ్యవహారముల నిర్వహణకు వేర్వేరు ఉపసంఘములు ఉండవలెననీ, అధ్యక్షుని ఎన్నిక 'నేరుగ'వధోజన పోటింగు పద్ధతిన జరుగవలెననీ, ప్రతిస్వల్పవిషయమునను రాష్ట్ర ప్రభుత్వముపై ఆధారపడియుండవలసిన అసహాయస్థితి పోవాలనీ మంత్రిగారు చేసిన సూచనలు సవ్యమైనవి కావనిగాని, సబబైనవి కావని గాని ఎవ్వరు అనలేరు. స్థానికసంస్థల అధ్యక్షుని ఎన్నిక 'నేరుగ'జరుగవలెనని లోగడ మేము సూచించియుంటిమి. కాని ఒకదఫా ఎన్నికైన తరువాత ఉద్యోగకాలము పూర్తియగువరకు, అధ్యక్షుని తొలగింపరాదను నియమము మాత్రము అంత ఎన్నతగినదిగ లేదు. ఎన్నుకొన్నవారిని తిరిగి రమ్మనమనే అధికారము కూడ ఉండవలెను.

భూమిశిస్తువసూలు, అందుండి నాల్గువవంతును తీసివేసుకోవడము మొదలైన అంశములపై రివెన్యూ మంత్రిగారి యభిప్రాయములే మాకెలియదు. గ్రామ మునసబులు, కరణములు ఉందురనియు వారె శిస్తువసూలు పరచి పంచాయితీకి చెల్లింతురనిమంత్రిగారు అన్నారు. శిస్తు వసూలుచేయవలసినవారికి 'సివిల్, క్రిమినల్' అధికారము లుండుటవసరము. కాని చంద్రమౌళిగారు పంచాయతీలకు సివిల్, క్రిమినల్ అధికారముల నివ్వనున్నారు. గ్రామోద్యోగులు ఎవరి సేవకులుగ నుందురో, వారిపై అజ్మాయిషి ఎవరిదో వివరింపలేదు. వారి అధికారము లేమగునో చెప్పలేదు. ఈ విషయము నిర్ధారణకాని పక్షమున గ్రామములలోద్వంద్వప్రభుత్వము లేర్పడగల ప్రమాదమును మంత్రిగారు గుర్తించినట్లు కన్పింపదు.

భూమిశిస్తునుగురించి శ్రీ చంద్రమౌళిగారొక విషయము తెలిపిరి. 'భూమిపన్ను' అనగా నీటితీరువ కూడా కలిసియుండును.' అన్న ఏరిని ర్వచనమును రివెన్యూ మంత్రిగారు అంగీకరించిరా? భూమిపన్నులో నీటితీర్వా కలిసియున్నదన్న ఇప్పుడు విడిగనున్నది కలిసి ఒకటేనన్ను అర్థమగుచున్నదనా లేక నీటితీర్వ రద్దవుతుందనా, భూమిశిస్తు రద్దవుతుందానా మంత్రిగారి అభిప్రాయము? ప్రతిపాదనలు ఏమైనను, ప్రజాభిప్రాయమును ప్రముఖుల అభిప్రాయములను తెలుసుకొని ఆప్రకారము శాసనము చేయుదునని మంత్రిగారన్నందువల్ల ఇవె ఆఖరు ప్రతిపాదనలు కావనిస్పష్టమగుచున్నది. మొత్తము మీద మంత్రిగారి కృషి, ఉత్సాహము ప్రశంసింపదగ్గవి.

విభజన ఉపసంఘం

(1-వ పేజీ తరువాయి)

యక సమస్యల నన్నింటినీ పరిష్కరించడానికి తాత్కాలిక ప్రభుత్వంలోని ఇద్దరు కాంగ్రెసు సభ్యులూ, ఇద్దరు లీగు సభ్యులూ వైస్రాయీ కలిసి ఒక ప్రత్యేక సంఘం ఏర్పడుతుంది. ఈ సంఘం ఇరువురు ఉద్యోగస్థులతో ఏర్పడే సారథ్య సంఘంతో సహకరించి పై సమస్యల నన్నిటినీ ప్రావీణ్యంతో విపులంగా పరిశీలిస్తుంది. అటువంటి ప్రవీణసంఘాలు దాదాపు పదిదాకా ఉంటాయి. ఆసంఘాలన్నీ వాటికి సంబంధించిన ప్రభుత్వశాఖల సహాయాన్ని కూడా పొందుతాయి. ఆప్రత్యేక సంఘంలో వైస్రాయితో కాంగ్రెస్ తరపున డా॥ రాజేంద్రప్రసాదు, సర్దార్ వల్లభాయి పటేలూ, ముస్లిలీగ్ తరపున లియాఖత్ ఆలీఖాన్, సర్దార్ అబ్దుర్‌రాబ్ నిష్టర్ ఉంటారు. విభజన విషయంలో రాష్ట్రాల నిర్ణయాలు తెలియడంతోటే ఈప్రత్యేక సంఘానికి బదులుగా రాబోయే రెండు ప్రభుత్వాల కూ ప్రాతినిధ్యం వహించే విభజనసంఘం ఒకటి ఏర్పడుతుంది.

ఆయుధబలాలు, రికార్డులు, ఉద్యోగస్థులు, ఆస్తిపాస్తులు, పన్నులు, మూరకం, ఆర్థిక సంబంధాలు, స్థిరవాసులు విదేశ సంబంధాలు, ఒప్పందాలు మొదలైనవాటి విభజనంలో ఆయా ప్రవీణ సంఘాలు పనిచేస్తూ ఉంటాయి. ఈప్రవీణ సంఘాలు ఏపద్ధతులుమీద పనిచెయ్యాలో ఇవివరకే నిర్ణయమైంది. అది వాటి నివేదికలను జులై మూడవవారం లోపల పూర్తిచేసి పంపాలి.

అటు ప్రత్యేకసంఘానికీ, ఇటు ఈ పది ప్రవీణ సంఘాలకూ సంబంధం కలుపుతూ సారథ్యసంఘం పనిచేస్తుంది. ఈ సారథ్యసంఘంలో హెచ్. ఎమ్. పటేలూ, మహమ్మద్ ఆలీ ఉంటారు. ఆ యా ప్రవీణసంఘాల నివేదికలను సరిచూడకపోకుండా వాటిని సకాలంలో కార్యరూపేణా ఆచరణలో పెట్టేటందుకు విభజన సంఘానికి పంపుతూ ఈ సారథ్య సంఘం ఆయా ప్రవీణసంఘాలకు అవసరమైన సలహాలనుగూడా ఇస్తూ ఉంటుంది.

ఈ సంఘాల్లో ముఖ్యమైనవి ఈ దిగువ విషయాలు చూస్తాయి. సాయుధసైన్యాల పునర్నిర్మాణం, నిర్మాణక్రమం, రికార్డులు, ఉద్యోగస్థులు, ఆస్తి, అప్పులు. సాయుధసైన్య పునర్నిర్మాణ సంఘానికి భారత సాయుధ సైన్యాల విభజనలో తక్కిన సంఘాలన్నీ సహాయంచేస్తాయి.

రికార్డులు, ఉద్యోగస్థులు, నిర్మాణక్రమం వీటికి సంబంధించిన సంఘం ఇప్పుడు ప్రభుత్వసంస్థలనూ లో, సైన్యంలోనూ ఉన్న వ్యక్తుల పంపకానికి సూచనలు చెయ్యాలి. ఆస్తిపాస్తుల సంఘం రెండు ప్రభుత్వాలకూ రావలసిన ఆదాయాల వివరాలకూ, అప్పుల వివరాలకూ సంబంధించిన సూచనలు చేస్తుంది. ఆస్తినిర్ణయంవల్లా, పెన్షను ప్రజాఋణం మొదలైనవాటితో కలిపి అప్పు నిర్ణయం వల్లా రెండుప్రభుత్వాలు చేసుకోవలసిన ఆర్థిక జమబడికల విషయంలో కూడా ఈ సంఘమే సలహాలు ఇస్తుంది.

ఈ సంఘాలతో పాటుమిగిలిన ప్రవీణ సంఘాలు అన్నింటిలోనూ ఇండియాప్రభుత్వంలోని అనుభవంగల భారతీయోద్యోగులే సభ్యులుగా ఉంటారు. అయితే సాయుధసైన్యాలకు సంబంధించిన సంఘాలలో మాత్రంభారతీయోద్యోగులు బ్రిటిషుఉద్యోగులతో కలిసిపనిచేస్తారు ఈ సంఘాలసభ్యుల కార్యదర్శులనుకూడా ఇండియా ప్రభుత్వఉద్యోగస్థులనుంచే తీసుకుంటారు. ప్రభుత్వసభ్యులతో ఏర్పడిన ప్రత్యేకసంఘం దేశవిభజన కార్యక్రమం సహృదయ సుహృద్భావాలతో ఉభయపక్షాలకూ న్యాయం జరిగేటట్లు నెరవేర్చాలని దీనికి సంబంధించిన వారి కందరికి తెలియజేసింది.

రాజేన్‌బాబు ప్రకటన

(1-వ పేజీ తరువాయి)

చేసిరాజ్యాంగాన్ని ఆమోదిస్తుందనీ ఆశ్చర్యపడు అన్నారు. రాజకీయంగా ఏర్పడిన భ్రాంతిపరిణామాలవల్ల పరిషత్తు కార్యక్రమాన్ని అంతరాయాలు కలుగవచ్చునని తాను అనుకోవడము లేదని డాక్టర్ రాజేంద్రప్రసాద్‌గారు స్పష్టంచేశారు.

పరిషత్తు ఏర్పాటుచేసిన ముఖ్యఉపసంఘములు వాటిపని దాదాపు పూర్తిచేసినవి సరిహద్దుతెగల ఉపసంఘం, అల్పసంఖ్యాకుల హక్కుల సలహాసంఘంకూడా వాటి నివేదికలను త్వరలోనే పూర్తిచేయగలవని, నివేదికలు తయారుకావడములో ఉండేవిలంబనము పరిషత్కార్యక్రమానికి అడ్డురాదనీ రాజేంద్రప్రసాద్‌గారు స్పష్టంచేశారు.

మద్రాసు ప్రధాని ప్రకటన

(1-వ పేజీ తరువాయి)

తెనుగువారికి పట్నం ఊరికే కావాలంటే ఎటుల వచ్చునని. చెన్నపట్నం తెనుగువాళ్లకు ఇస్తే 25 మైళ్లలోంచి నడవ ఇవ్వవలసి ఉంటుందనీ, ఈవ్యవహారమంతయూ జిన్నాగారి లీగు కోర్కెలకుదిరిగా ముడుపుతోందనీ ఒక్క వికటపునవ్వు నవ్వారు. ఏదైనా అడిగితే న్యాయమూ, సబబూ ఉండవలెననియూ న్యాయములేని కోర్కెలు అడుగరాదనియు, తానుగూడా తెనుగువాడనేననియు అయితే చారిత్రిక వాస్తవాలను విస్మరించలేమనియు చెప్పిరి.

ఇప్పుడు సరిహద్దుల విషయమై పేచీ వచ్చిన డాక్టరు పట్టాభిగారు చెప్పినారనియు, సరిహద్దు నిర్ణయసంఘమువారు విచారణకు వచ్చువరకు వివాదమునాపవలెనని చెప్పినారనియు దానిని మన్నించరాదా అనియు సూచించగా ప్రధాని "సరి" అనిరి.

బెంగాల్ విభజనపద్ధతి

అసెంబ్లీసమావేశాల ఏర్పాట్లు

వైస్రాయి ప్రకటన

న్యూఢిల్లీ, జూన్ 16: బ్రిటిషుప్రభుత్వమువారి జూన్ 3 వ తేదీ పత్రకములో 21 వ పేరాను అనుసరించి గవర్నరు జనరల్ ఆ పత్రకములో 13 వ పేరాలో చెప్పిఉన్న దానిని ఆచరణలో పెట్టేటందుకు పద్ధతులను ఈ విధముగా ప్రకటిస్తున్నాడు.

జూన్ 10 వ తేదీన చేసిన ప్రకటనలో చెప్పిన పద్ధతిప్రకారము బెంగాలు రాష్ట్ర విభజనము అవసరము అని నిశ్చయించేట్లయితే బెంగాలు శాసనసభాసభ్యులు వెంటనే ఈ దిగువవిషయాన్ని నిర్ణయించవలెను.

(1) జూన్ 3 వ తేదీ పత్రకం ప్రకారము సిల్హెట్ జిల్లాలో రెఫరండము పెట్టినప్పుడు సిల్హెట్ జిల్లావారు నూతనముగా ఏర్పడబోయే తూర్పు బెంగాలుతో చేరడానికి సంసిద్ధము తెలియచేస్తే సిల్హెట్ జిల్లాను చేర్చుకోడానికి అంగీకరించే విషయము తెలియచేయవలెను.

(2) జూన్ 10 వ తేదీ ప్రకటనలో ఏ సభ్యుణ్ణి యీ సంఘానికి అధ్యక్షుణ్ణిగా ప్రకటించినారో ఆ సభ్యుడే యీపయి విషయము నిర్ణయించేటందుకు అధ్యక్షుడ వహించవలెను. నిర్ణయాన్ని బెంగాలు గవర్నరుకు తెలియచేయవలెను."

(3) పై సంఘమువారికి బెంగాలు గవర్నరు ఆయా పరతులను అన్నిటినీ తెలియచేయవలెను."

జూన్ 20 వ తేదీన బెంగాలు శాసనసభాసభ్యులు ముస్లిము ప్రాంతాలవారున్నూ హిందూప్రాంతాలవారున్నూ రెండు భాగాలుగా ఏకకాలమందు సమావేశము కావడానికి ఏర్పాట్లు అన్నీ పూర్తి అవుతూ ఉన్నవి. ముస్లిము ప్రాంతాలసభ్యులు ఎక్కువమంది కాబట్టి వారు ఎసెంబ్లీ హాలులోనే సమావేశం అవుతారు. ఎసెంబ్లీ సౌధములోనే మొదటి అంతస్తులో ముస్లిమేతర ప్రాంతాల సభ్యులు సమావేశము కావడానికి ఏర్పాట్లు అన్నీ చేసినారు. పత్రికా విలేఖరులకు స్థానాలన్నూ యేర్పాటు చేసినారు.

రాజప్రతినిధి ప్రకటనములో తెలియచేసిన ప్రకారము ముస్లిము ప్రాంతాల సభ్యుల భాగములో 145 మంది సభ్యులున్నూ ముస్లిమేతర ప్రాంతాల సభ్యుల భాగములో 80 మంది సభ్యులున్నూ సమావేశము అవుతారు. ముస్లిం భాగానికి బెంగాలు శాసనసభాధ్యక్షుడు నూరుల్ అమిన్ అధ్యక్షత వహిస్తాడు. ముస్లిమేతరభాగానికి బర్ద్వాన్ మహారాజాధిరాజు అధ్యక్షతవహిస్తాడు.

రెండుభాగాలవారున్నూ ఉదయము పదకొండుగంటలకు సమావేశము అవుతారు.

బ్రిటిషు ప్రభుత్వపత్రకము 7 వ పేరాలో చెప్పిఉన్నట్టుగా విభాగము నిర్ణయించడానికి జాయంటు సమావేశము జరగవలెనా అనే విషయాన్ని ఉభయభాగాలలో అధ్యక్షులున్నూ ముందుగా విచారిస్తారు. ఏ ఒకభాగములో ఏఒకసభ్యుడు జాయంటుగా సమావేశము కావలెనని కోరినా అంతటితో రెండుభాగాలవారి సమావేశాలున్నూ ఆగిపోయి ఆరోజు సాయంత్రమే 8 గంటలకు జాయంటు సమావేశము జరుపుతారు. ఆజాయింటు సమావేశములో రాష్ట్రము అంతా ఏకముగా ఉండవలెనని నిర్ణయమఅయ్యేట్లయితే ఏరాజ్యాంగపరిషత్తులో అనగా ఇప్పుడు ఉన్న రాజ్యాంగపరిషత్తులో చేరవలెనా లేక కొత్తగా ఏర్పడబోయే రాజ్యాంగపరిషత్తులో చేరవలెనా అనేవిషయము నిర్ధారణచేస్తారు. ఈవిషయములో ఒక నిర్ణయము జరిగినతరువాత సమావేశము అప్పటికి ఆగిపోయి తిరిగి రెండుభాగాలుగా సమావేశమఅయి రాష్ట్రవిభాగ విషయములో ఓటుచేస్తారు. ఏరాజ్యాంగ పరిషత్తులో చేరవలెనే విషయములో కూడా రెండుభాగాలవారున్నూ ప్రత్యేక ప్రత్యేకము ఓటుతీసుకొంటారు.

పంజాబురాష్ట్ర విభజన కార్యక్రమము

లాహోరు, జూన్ 16: పంజాబురాష్ట్ర విభజనను గురించి చర్చించడానికి యీరోజు ఉదయము ప్రభుత్వకార్యాలయములో పంజాబు గవర్నరు ఫ్రాంక్ ఇవ్రికర్ హూనేవ (మూయోత్), లాలాభీమసేన్ సచార్. సర్దార్ స్వరణసింగులను సమావేశపరిచినారు. విభజనకు ఆరంభములో జరగవలసిన ఏర్పాట్లను గురించి యోజించినారు.

ఉదయము గవర్నరు సమావేశము అయి పంజాబు రాష్ట్ర విభాగపద్ధతులనుగురించి ఒక నిర్ణయానికి వచ్చినతరువాత పంజాబు శాసనసభలో మూడు పార్టీల నాయకులున్నూ పంజాబు శాసనసభాధ్యక్షుడు యస్. పి. సింఘా అధ్యక్షతను సమావేశము అయినారు: హస్లిములీగు పార్టీ డిప్యూటి లీడరు సర్దార్ షౌకత్ హయత్ ఖానున్నూ సమావేశానికి హాజరు అయినాడు. జూన్ 24 వ తేదీన జరగబోయే శాసనసభా సమావేశము రహస్య సమావేశముగా జరగవలెనని శాసనసభాసభ్యులు ఉపన్యాసాలు చేయకుండా రాష్ట్ర విభజనకు ఓటుచేయడము మాత్రమే జరిగించవలెనని నిర్ణయించినారు.

అరబ్బుల సమ్మె

(1-వ పేజీ తరువాయి)

విచారణసంఘంవారి కార్యాలయ ప్రాంతి పొడారు.

పాలస్తీనా అరబ్ హయ్యర్ కమిటీ సభ్యుడు ఎమిల్‌గారీ మట్లాడుతూ, "మావారినందరినీ యిండ్లలోనే శాంతియుతంగా వుండండని ఆదేశించాం. మేమేమి ప్రదర్శనలు చేయము," అన్నాడు. పాఠశాలలు, కోర్టులు, రాకపోకల సౌకర్యాలు ఏవీ పనిచేయటంలేదు.

విశ్వరాజ్యసమితి విచారణసంఘం 11 గురు సభ్యులూ తమ కార్యక్రమాన్ని నిర్ణయించుకోటానికి వై. యం. సి ఏ. భవనంలో (జరూసలెం) సమావేశమైనారు. వీరికి అనతిదూరంలోనే ఆకర్ డైలుపై ముట్టడిజరిపి, 251 మంది అరబ్బు, యూదీయ ఖైదీలను విడిపించినదేరానికి 5 గురు యూదు తీవ్రవాదులు విచారింపబడుతున్నారు. వారిపై ఏమైనా కఠినశిక్ష విధిస్తే రక్తానికిబదులు రక్తంలోనే తీర్చుకుంటామని యూదీయ తీవ్రవాదుల సంస్థ ప్రకటించింది. ఈ సంస్థ సభ్యులైనపుర్షులపైన విధింపబడిన శిక్షలు తొలగించాలని విశ్వరాజ్యసమితి పాలస్తీనా విచారణ సంఘంవారికి పాలస్తీనాయూదు తీవ్రవాదులసంస్థ ఇర్గున్ జ్వాయీ ల్యూమీ ఈరోజు ఉదయం విజ్ఞప్తి చేసింది.

మిల్లు యజమానుల ప్రకటన

చెన్నపురి, జూన్, 17: జూన్, 19 లోగా పనిలో చేరనివారు తగిన నోటీసు ఇవ్వకుండా మానివేసినట్లు పరిగణింపబడుదురనీ, కార్మికులు 19 వ తేదీలోగా చేరనిపక్షంలో కార్మికులతో కంట్రాక్టును రద్దుపరచు హక్కు మిల్లు యజమానులకు ఉంటుందనీ నేడు యజమానులు ఒక ప్రకటన చేసిరి. 19 వ తేదీ తరువాత చేసువారు నూతన పరతులపై కొత్త కంట్రాక్టులను చేసుకోవలసి ఉంటుంది.

పంచాయతుల సభ

స్థానిక శాఖామంత్రుల పంచాయతీ బిల్లును చర్చించుటకు గౌ॥ కల్లూరి చంద్రమౌళిగారు పంచాయతీ అధ్యక్షులను, వారి ప్రతినిధులను మరల త్వరలో ఒక సమావేశమును జరుపనున్నారు.

సరిహద్దురాష్ట్రభవితవ్య నిర్ణయానికి గఫార్ ఖాన్‌కుసర్వాధికారం

రాష్ట్రకాంగ్రెస్ తీర్మానాన్ని ఆమోదిస్తూ కాంగ్రెస్ కార్యవర్గతీర్మానం

న్యూఢిల్లీ, జూన్ 16: సరిహద్దురాష్ట్ర రెఫరెండములో కాంగ్రెసు పాల్గొనే విషయము యింకా పరిష్కారము కాలేదు. ఈ విషయాన్ని కాంగ్రెసు వర్కింగు కమిటివారు సరిహద్దురాష్ట్ర నాయకుడు ఖాన్ అబ్దుల్ గఫ్ఫరు ఖాన్‌తో చర్చించినారు. ఈ సందర్భములో గాంధి మహాత్ముడున్నూ ప్రసంగించినాడు. ఆరాష్ట్రపరిస్థితులను అనుసరించి ఏమిచేస్తే బాగుంటుందో అవిధముగా చేయడానికి ఖాన్ అబ్దుల్ గఫ్ఫర్ ఖాన్‌కు సమస్తాధికారాలను సరిహద్దురాష్ట్ర కాంగ్రెసు కమిటీవారు ఇచ్చినారు. ఆనిర్ణయాన్నే కాంగ్రెసు వర్కింగు కమిటివారు అంగీకరించినట్టుగా తెలుస్తూ ఉంది.

సరిహద్దు రాష్ట్రము పాకిస్తాన్‌లో చేరుతుందా హిందూస్తాన్‌లో చేరుతుందా అనే విషయానికే రెఫరెండము తీసుకోడము అవుతుంది. కాని స్వతంత్ర పఠాన్‌స్తాన్ అనే దాని కోసముకాదు. కిందటి మాసాలలో సరిహద్దురాష్ట్రములో సాగిన అల్లరులనుంచి ఇప్పుడు ఈ విధమయిన రెఫరెండమువల్ల పఠానుల సమస్యలు అందులో ఖుదయిఖిద్మత్గార్ల సమస్యలు ఎంత మాత్రమున్నూ పరిష్కారము కాజాలవు.

అంతే కాకుండా సరిహద్దు రాష్ట్రము వారిని "మీరు ఇస్లాము రాష్ట్రములో ఉంటారా లేక హిందూ ప్రాజాపత్యమును అంగీకరిస్తారా అని అడిగడము అవుతుంది. ఈ విధముగా అడిగడము ఖుదయిఖిద్మత్గార్లనూ కాంగ్రెసును చిన్న చేయడము అన్నట్టు" అని ఒకానొక కాంగ్రెసు నాయకుడు కాంగ్రెసు వర్కింగ్ కమిటిలో సూచించినాడు. ఈ పరిస్థితులలో రెఫరెండమువల్ల ప్రయోజనము ఏమిన్నీ ఉండదు. అందువల్ల యీ సమస్యను సరిహద్దురాష్ట్ర నాయకుడే నిర్ణయించవలెను అని కాంగ్రెసు వర్కింగ్ కమిటి వారు నిశ్చయించినారు.

కాంగ్రెసు వర్కింగ్ కమిటి సమావేశాన్ని కాలనిర్ణయము లేకుండా వాయిదా వేసినారు.

వైస్రాయితో గాంధిజీ చర్చ

న్యూఢిల్లీ, జూన్, 16: సరిహద్దురాష్ట్ర రిఫరెండమ్ సందర్భమున గాంధిమహాత్ముడు లార్డు మౌంట్‌బాటనును కలిసికొని, జాతి మూలమున ఉత్పన్నమగు సమస్యలను చర్చింపవచ్చునని అభిజ్ఞులు కాంగ్రెస్ వర్గములవారు తలచుచున్నారు.

రిఫరెండము సందర్భమున జరగు కార్యకలాపముల నన్నిటిని అజమాయిషీ చేయ నియ్యకొనిన లార్డు మౌంటుబాటను ప్రజలవోట్లు పుచ్చుకొనుటలో బలవంతము, భయపెట్టుట లేకుండా చూడవలెనని, రాష్ట్రమునందలి మైనారిటీ సంఘములు వోటుచేయుటకు సౌకర్యములు కలిగింపవలెనని కాంగ్రెస్ నాయకులు భావించుచున్నారు. ముస్లిమ్‌లీగు ఉద్యమము ప్రారంభమైన తరువాత, రాష్ట్రములో భద్రత లేకపోవుటవల్ల రాష్ట్రజనాభాలో 100 కి 15 వంతులు యితర రాష్ట్రములలో తలదాచుకొనుచున్నారని తెలియుచున్నది.

లీగుఅధ్యక్షుని హామీ

లాహోరు, జూన్ 15: పంజాబ్ శాసనసభ స్పీకరు దివాను బహదూర్ యస్. పి. సింఘా, ఆంగ్లో ఇండియన్ సభ్యుడు సి. ఐ. గిబ్బను ఇటీవల జిన్నాను తదితర ముస్లిలీగు అగ్రనాయకులనూ కలుసుకొన్నతర్వాత లీగు అధ్యక్షుడు పాకిస్థాన్‌లో మైనారిటీల న్యాయంగానే కాక ఔదార్యంతో చూస్తామని హామీ ఇచ్చినట్లు గ్లోబ్ బిలేఖతో ఒక ఇంటర్వ్యూలో ఇటీవలనే చెప్పారు. వారితో జిన్నా ఇంకా ఈ విధంగా అన్నాడు.

"కావలసిన వ్యవహారాలన్నీ నిర్వహించడానికి సరియైన ముస్లింలు లభ్యంకాకపోతే పాకిస్థాన్ రాజ్యం నష్టపడడానికి వీల్లేదు. మహమ్మదీయేతరులకు కూడా పూర్ణావకాశాలు ఉంటాయి. పాకిస్థాన్ ప్రజలలో మతవివక్షతలేకుండా సమర్థులైన వారి సందరినీ మేము ఉపయోగించుకుంటాము."

మద్రాస్ విశ్వవిద్యాలయ పరీక్షాఫలితాలు

ప్రాచ్య బిరుద పరీక్షలు

శిరోమణి ప్రిలిమినరీ

క్రొత్త నిబంధనలు

మొదటి తరగతి: 768-70 72 84 90.

రెండవ తరగతి: 771 77 78 80 81 85 87 1066 1120-24 27 29 35 1293 97 99 1300 6 1370.

మూడవ తరగతి: 767 73-76 82 83 86 88 1052 1126 28 30 31 34 1207 8 9 91-93 95 98 1301-5 7 8 10 1405 49 51 57.

శిరోమణి ఫైనల్ (పాతనిబంధనలు)

మొదటి తరగతి: 845 46 51 57 1165 69 1352 55 1492.

రెండవ తరగతి: 1089 1168 72 73 76 1249 1358 1419 89 93

మూడవ తరగతి: 844 47-50 54 55 58 59 61 935 66 1037 57 1164 65 67 71 74 77 1248 50 52 1348-51 54 56-60 1494 97 98 1501-3.

తరగతి విభజన చేయనివి: 852 988.

విద్వాన్ ఎంట్రెన్సు టెస్టు

1-10 14 16-19 21-23 27-29 34-38 40 43 44 46 48 50 53 56 59-61 61-ఎ 62 69 71 73 75-81 83 85 86 88 92-97 98 104 6 7 11-13 15 19 22-24 27-29 32-34 56-58 61 64-68 70 75 76 80 81 83 88-91 93 95 95-ఎ 98-204 7-9 11 16 18-20 24-27 29 32 34 36 47-49 54 55 58-60 63-65 68 70 72 73 75-85 87-89 94 95 98 99 300. 2 6 8-13 15 19 21 24-26 28-33 36 41 43 44 48 49 55 56 58 61 64-68 70 74 76 79 81 87 89 92 98-402 5 6 7 9 13 16 17 19 21-23 26 33-35 35-ఎ 38 40 46 49 50 52 55 56 59 62-64 66-68 69-77 79 83 84 85 88-93 95-97 500 2 5 7 8 13 19 21-23 33 35 38 40 41 43-46 51 53 55 60 63-66 69 70.

విద్వాన్, ప్రిలిమినరీ (క్రొత్త నిబంధనలు 2 ఎ)

మొదటి తరగతి: 1059 మాత్రమే.

రెండవ తరగతి: 1479 మాత్రమే.

మూడవతరగతి: 1087 68 1136 1460-462 464 466 471.

తరగతి విభజనలేనివి: 794 1137 403.

విద్వాన్, ప్రిలిమినరీ (క్రొత్త నిబంధనలు 2 బి)

మొదటి తరగతి: 1142 1315.

రెండవ తరగతి: 930 974 1019 1312 1330 34.

మూడవ తరగతి: 959 61 75-77 1018 22 25-27 54 70 1141 44 48 58 60 61 62 1311 13 14 20 23 24 26 1475-77 79 83 87 1550 53 54.

తరగతి విభజనలేనివి: 1024 1138 39 45 46 49-52 57 59 1316 22 27 29 1474 81 85.

విద్వాన్ ప్రిలిమినరీ (క్రొత్త నిబంధనలు 2 డి)

మొదటి తరగతి: 800 1072 1229 1333

రెండవ తరగతి: 805 12 16 1212 19 20 34 1340 44.

మూడవ తరగతి: 801 2 4 11 13 15 17 30 23 25 28 31 935 40-42 82 83 1071 74 75 78 80 83-86 1210 13-17 21 23 25 27 28 32 37-39 41 43-46 1332 34-37 42 43 47 1407 11 13 14 17 18.

విద్వాన్, ఫైనల్ (పాత నిబంధనలు 7 ఎ)

మొదటి తరగతి: 1178 మాత్రమే.

రెండవ తరగతి: 1091 92 1180.

మూడవ తరగతి: 1039 90 1181-83 1421 1504 8-11 16 18 20.

తరగతి విభజనలేనివి: 1095 1514.

విద్వాన్, ఫైనల్ (పాత నిబంధనలు 7 బి)

మొదటి తరగతి: 1188 1365 67 72.

రెండవ తరగతి: 871 74 969 91 1001 1190 1202 1366 68 69 71 83 1523-31.

మూడవ తరగతి: 870 72 73 77 883 938 97 1003 1058-63 98 1101 4 86 87 92 95 96 98-1200 4 53 1363 64 70 75-77 80 81 84 85 87-94 1422 1527 32-34 40-42 60 61.

తరగతి విభజనలేనివి: 875 76 82 85 1193 1203 1379.

విద్వాన్, ఫైనల్ (పాత నిబంధనలు 7 డి)

మొదటి తరగతి: 891 1200 63 70 76 1395 99 1401.

రెండవ తరగతి: 888 89 99 1008 9 1105 7 8 1254 56 58 64 65 75 1395 1446.

'రాజకీయ ఆర్థిక దాస్యాన్ని పారద్రోలండి'

డా॥ జకీర్ హుస్సేన్ ఉపసంహార వచనాలు

చెన్నపురి, జూన్ 17: "దేశంలో విషాదకరమూ, సిగ్గుచేటు అయినా ఒక న్యాయాన్ని మనం తుడిచివేస్తున్నాము. వెనువెంటనే అధికారం మన హస్తగతమయ్యే సందర్భంలో మనకే ఈబుద్ధి పుట్టవచ్చు. దాన్నిగూడా నిరోధించి జయించాలి. మీజాతి ఫువారు లేవిధంగా ఉండాలో నిర్ధారించుకోవాలి. విశ్వకవులు మన్తులను ఆత్మస్వేచ్ఛగల మంచిరాలుగానూ, మానవసేవా [illegible] గానూ మీరు పరిణమింపచేయాలి" అని డా॥ జకీర్ హుస్సేన్ గారు నిన్న సాయంత్రము బాంబాయిలోని హోలులో ఆసియాఆసియా సమావేశాన్ని ముగిస్తూ చెప్పారు.

కార్యదర్శి ఎం. ఎస్. ఆదిశేషయ్య గారు సమావేశ మింతే జయప్రద మగుటకు ఆసియాలో ఉత్పన్నమవుతున్న నూత్న చైతన్యమే కారణమనీ, ఈ పరిణామవారి సాంస్కృతికప్రణాళికను చూచిన అందరి యందు నిబిడీకృతమైన ఏకీభావమే ఏక ముఖముగ నడుచుటకు పురికొల్పె ననిరి.

డా॥ బెజవాడ గోపాలరెడ్డిగారు వివిధ దేశముల విద్యార్థులు ఒక్క వేదికపై ఎక్కడ ఇంత కార్యక్రమాలు పరుగును నిర్వర్తించినందులకు ఆనందించిరి. ఆగ్నేయ ఆసియా దేశములతో చెయ్యికలిపి పనిచేయుటకు భారతీయు లెన్నటికీ సిద్ధముగానే నున్నారనియు ఆసియా మేల్కొని దివ్యజ్యోతిని ఇతరఖండములకు ప్రసాదించుట కాసన్నదని వివిధ దేశముల విద్యార్థులగూర్చి వచనములతో సభ ముగిసెను.

స్కూల్ ఫైనల్ పరీక్షాపత్రాలు

వెల్లడి చేసినందుకు కేసు విచారణ

చెన్నపురి, జూన్ 16: యస్. యస్. యల్. సి. ఇంటర్మీడియట్ పరీక్షా పత్రాలను దొంగిలించి బహిరంగ పరిచినారనే నేరంకింద వేపేరి డయోషిసియన్ ప్రెస్‌లో బైండరుగా పనిచేయుచున్న రాజగోపాల నాయుడు, అంతకుముందు ఆప్రెస్‌లో పనిచేసిన చెల్లయ్యఅను వారిపై మోపబడినకేసు విచారణ మద్రాసు చీఫ్ ప్రెసిడెన్సీ మేజస్ట్రేటు యస్. యం. మానన్ గారిచే 14 వ తేదీ శనివారంనాడు ప్రారంభమయింది.

రాజగోపాలనాయుడు పరీక్షా పత్రాలను దొంగిలించి చెల్లయ్యకు ఇవ్వగా అతడు నకళ్లు తయారుచేసి వానిని బహిరంగ పరిచినారట. శనివారంనాడు యస్. యస్. యల్. సి. పుస్తకదరీక్షు నిమిత్తం స్పెషల్ ఆఫీసరుగా నియమింపబడిన యస్. యల్. లోబో, మద్రాసు విశ్వవిద్యాలయ రిజిస్ట్రారు డబ్లియు మెక్లీన్ విచారించబడిరి.

పరీక్షా పత్రములు 1939 నుంచి డయోసీషియన్ ప్రెస్‌లో ముద్రించబడుచున్నవనీ, అంతకు పూర్వం ఇంగ్లండులో ముద్రించబడేవనీ మెక్లీన్ తమ వాఙ్మూలములో తెలియపరచిరి. పరీక్షాపత్రములను ఎవరు ఎట్లు రచించునది, ఎట్లు ముద్రణాలయమునకు పంపబడునది, తరువాత వానినిఎట్లు పరీక్షా కేంద్రములకు పంపునది వివరముగా మెక్లీన్, కెప్టెన్. 1939 వ సంవత్సరమునుండీ పరీక్షాపత్రములు బహిరంగపడినట్లు మెక్లీన్ గారికి ఆకాశరామన్న ఉత్తరములు వచ్చుచున్నవి. ప్రతిపర్యాయము పోలీసువారగా బహిరంగపడినవి వాస్తవమైనవి కావని తేలినది. కాని 1947 మార్చిలో మాత్రం అన్నీ బహిరంగపడినవి. అందువల్ల పోలీసువారికి పెక్లీన్ ఫిర్యాదుచేసిరి.

తిరిగి 13 వ తేదీ సోమవారంనాడు ప్రభుత్వపరీక్షల కమిషనరుగా కార్యదర్శి అయిన శ్రీ సి. కె. రంగనాయకులుగారు వాఙ్మూలమిచ్చిరి. పునః పరీక్షలకల్గు ప్రభుత్వానికి అదనంగా రు 25,000 ఖర్చు అయినదని వారు తెలిపిరి.

విచారణ బుధవారానికి వాయిదా పడింది.

యస్. యస్. యల్. సి. పరీక్షా ఫలితాలలో సవరణ

చెన్నపురి, జూన్ 17: యస్. యస్. యల్. సి. పరీక్షా ఫలితాలలో ఈ క్రింది సవరణలు గమనించ ప్రార్థన:

శ్రీ రామకృష్ణా మిషన్, హైస్కూలు, త్యాగరాయనగరం, మద్రాసు. 23250,51 నుండి 53, 70 కి బదులుగా 23250, 51, 53 నుండి 70 అని చదువుకొనవలెను.

బోర్డు హైస్కూలు, తణుకు: 10275, 81 కి బదులుగా 10275 నుండి 81 అని చదువుకొనవలెను.

మూడవ తరగతి: 887 90 92 903 6 52 1101 11 12 18 1257 59 62 66-68 71-73 78 81 90 1393 1400 3 25 28-32 37 43 47 1541.

నిజాంభారతసమాఖ్యలో అంతర్భాగమైన ప్రజారాజ్యం కావాలి

సంస్థానరాజ్యాంగనిర్మాణానికి ప్రజాపరిషత్తు ఏర్పాటుచేయాలి

స్టేటుకాంగ్రెసు మహాసభలో స్వామి రామానందతీర్థ అధ్యక్షోపన్యాసం

హైదరాబాద్ (దక్కన్), జూన్ 16: "నిజాంప్రభుత్వం ఇండియన్ యూనియన్‌లో చేరాలి. ప్రస్తుతం భారతదేశానికి రాజ్యాంగం తయారుచేస్తున్న రాజ్యాంగపరిషత్తులో పాల్గొనాలి స్టేటుకు ప్రజాస్వామిక సిద్ధాంతాలకు అనుగుణమైన రాజ్యాంగం తయారుచేసేందుకుగాను వయోజన ఓటింగుహక్కు- ప్రాతిపదికగా ఎన్నిక అయిన రాజ్యాంగనిర్ణయ పరిషత్తును ఏర్పరచాలి. హైదరాబాదు స్వతంత్ర ఇండియన్ యూనియన్‌లో అంతర్భాగంగా నిజాం ఆధిపత్యాన బాధ్యతాయుత ప్రభుత్వం కలిగి వుండాలి.

"ఈ లోగా హైదరాబాదు పరిపాలనకు తాత్కాలిక ప్రభుత్వం ఏర్పాటు చేయాలి. ఈ కోర్కెలు నెరవేర్చకపోతే సమగ్ర పరోక్షోద్యమము సాగించడానికి వెనుదీయము అని నిజాం ప్రభువుకు విన్నవిస్తున్నాను" అని హైదరాబాదు స్టేటు కాంగ్రెసు అధ్యక్షుడు స్వామి రామానంద తీర్థగారు స్టేటు కాంగ్రెసు ప్రథమ మహాసభకు అధ్యక్షత వహిస్తూ పలికివిచ్చారు.

హైదరాబాదు వ్యవహారాలు శీఘ్రగతిని విషమపరిణామం పొందుతున్నాయనీ, ప్రజలు తమ ఈ కోర్కెలు నెరవేర్చకపోతే సర్వత్యాగాలకూ సంసిద్ధులు కావాలనీ, పేలాడిగా జైళ్ళికు వెళ్లాలనీ రామానంద తీర్థగారు ఉద్ఘోషించారు. "మన పోరాటక్రమాన్ని స్వాతంత్ర్య శక్తులన్నీ చాలా ఆందోళనతో గమనిస్తున్నవి. హైదరాబాదు ప్రజలు స్వాతంత్ర్యం పొందడం ఒక ముఖ్యమైన జాతీయావసరం. ఇందులో జాప్యానికి అవకాశం లేదు." అని ఆయన అన్నారు.

హైద్రాబాదు భవిష్యద్రాజ్యాంగ పోరాట విషయమై వివరిస్తూ నిజాం ప్రభువు ఇటీవల జారీచేసిన ఫర్మానా యొక్క విచారం వల్లడిస్తూ, అది ప్రజల అభిమతాన్ని ప్రతిబింబించడంలేదనీ, ప్రజల ఆశయాలకు భిన్నంగావున్నదనీ రామానందతీర్థగారన్నారు.

పర్మానాను దృష్టిలో పెట్టుకొని సార్వభౌమాధికారం, పర్యాధికారం ఈ రెండింటి తేడా పాడాలను వర్ణిస్తూ రామానందతీర్థగారిలా అన్నారు. సార్వభౌమాధికారంఅంటే ఒక రాజ్యం ఇంకోరాజ్యం అనుపుత్రజ్ఞులలో ఉండడమనిఅర్థమవుతుంది. భారత సంస్థానాలు బ్రిటిషు ప్రభుత్వంచే లొంగతీసుకుబడినవి. అవి సార్వభౌమాధికారం గలవికావు. తాబేదారీగానే వున్నవి. సార్వభౌమత్వం తప్పక తొలగిపోతుంది. అక్కడకు ప్రశ్న పర్యాధికారం కలవారెవ్వరనే స్థితిలో స్పష్టమైన వాస్తవాంశం ఏమంటే పర్యాధికారం సంస్థానాధీశ్వరులకికాదు. అది లక్షలాదిగావున్న సంస్థానాల ప్రజలది. బ్రిటిషువారు భారతదేశం నుంచి వెడలిపోయిన మరుక్షణం ఆప్రజలు స్వేచ్ఛా స్వాతంత్ర్యాలు పొందుతారు. సంస్థానాధీశ్వరులు, తమ ప్రజలను దాస్యంలో వుంచడానికి స్వాతంత్ర్యం తమదంటున్నారు. సంస్థానప్రజలే స్వాతంత్ర్యం పొందుతారు.

నిజాంప్రభువు స్వాతంత్ర్యం ప్రకటించడాన్నిగురించి స్వామిజీ ఇలా అన్నారు: హైదరాబాదు విడిగా స్వతంత్రంగా వుండడం ఆర్థికంగా సాధ్యమూకాదు. తన సరిహద్దు రక్షణకు తగు ఏర్పాట్లు చేసుకోనూలేదు.

హైదరాబాదులో ప్రజారాజ్యం ఏర్పడాలని మేము కోరుతున్నాము. కుల, వర్గ, మతవివక్షత లేకుండా ప్రతిపౌరుడూ గౌరవంగా జీవించడానికీ, తన స్వంత ఆర్థిక, సాంఘిక, రాజకీయ ఉన్నతికి సమానావకాశాలు కలిగివుండడానికీ అవకాశంవుండే ప్రజాస్వామ్యపరిపాలన వాంఛిస్తున్నాము అని రామానంద తీర్థగారన్నారు.

విషయనిర్ణయసంఘం తీర్మానాలు

స్టేటుకాంగ్రెసు విషయనిర్ణయసంఘం వారు, మహాసభలో ప్రవేశపెట్టడానికిచాలా తీర్మానాలు తయారుచేశారు. వీటిలో బాధ్యతాయుత ప్రభుత్వానికీ, ప్రాథమిక హక్కులకూ సంబంధించిన తీర్మానం ఒకటి. విషయనిర్ణయ సంఘం ఈనాటి సమావేశం ముగిసేసరికి ఇంకా ఈతీర్మానంపై చర్చ పూర్తికాలేదు.

హైదరాబాదు స్టేటుకాంగ్రెసు నాలుగు రాష్ట్రాలతో, అనగా ఆంధ్ర 2, మహారాష్ట్ర 1, కర్ణాటక 1, కూడినసంస్థగా వుండాలని శంకరరావు దేవు, ఆర్. ఆర్. దివాకర్, డాక్టర్ పట్టాభి గార్లతో కూడిన మధ్యవర్తి సంఘంవారు నిర్ణయించినట్లు విషయ నిర్ణయసంఘం సమావేశంలో ప్రకటితమైంది. ఈ నిర్ణయాన్ని సంఘంవారు ఆమోదించారు.

కాంగ్రెస్ సేవకుల అరెస్టు

వరంగల్లుజిల్లా కాంగ్రెస్ సేవకులు శ్రీ ఎం. ఎస్. రాజలింగం, శ్రీ భండారు చంద్రమౌళిగార్లను 14-వ తేదీన వరంగల్లులో అరెస్టు చేశారు. మూడు మాసాల క్రితం వీరు ఒక గ్రామంలో ఏవో ఉపన్యాసాలిచ్చారని హైదరాబాదు రక్షణ నిబంధనలకింద ఈ అరెస్టులు జరిగాయి.

నిజాంప్రభుత్వ హెచ్చరిక

రాజకీయ, మత విషయక సభలకు వెందివవారెవ్వరూ దౌర్జన్యము, జాతి ద్వేషమూ పురికొల్పే బహిరంగోపన్యాసాలు ఏమీ చేయరాదని హెచ్చరిస్తూ నిజాంప్రభుత్వం నేడొక ప్రకటనచేసింది. ఎవరైనా ఈ హెచ్చరికను లక్ష్యపెనికపోతే తగు చర్య తీసుకొనడమగున ఆట్టి ప్రకటనలో వుంది.

బర్మావలస నిబంధన చట్టం నిలుపుదల

ఏర్పాట్లు పూర్తికాలేదట

రంగూన్, జూన్ 16: గవర్నరుగారు ఆమోదించబడ్డ అవసరచట్టానికి అనుగుణంగా వలస కంట్రోలు విధానం ప్రస్తుతానికి అమలులోకి రాదని ఇవాళ అధికారరీత్యా తెలుస్తున్నది.

ఈ క్రొత్తచట్టం ఆమోదించబడ్డ నాటినుండీ అమలులోకి వస్తుందని ఉన్నప్పటికీ ఇంతవరకూ దానికి అవసరమైన ఏర్పాట్లు జరగకపోవడమే తాత్కాలికంగా నిలుపుదలకు కారణమని అంటున్నారు.

ఈ క్రొత్తచట్టం అమలులోకి వచ్చేలోపల ధారతదేశం మొదలైన ఇతరదేశాల నుండి బర్మాకు వలసవచ్చేవారి విషయంలో ప్రస్తుతం ఉంటున్న ఏర్పాట్లే అమలులో ఉంటాయని వలస అధికారులు చెపుతున్నారు.

ఈక్రొత్తచట్టంప్రకారం బ్రిటిషుసామ్రాజ్యంలో స్థావరంగా నివసిస్తున్నవారు తప్ప మిలిగినవా రెవ్వరూ బర్మాప్రభుత్వంనుండి గాని, వలసరక్షకులనుండిగాని అనుమతిపొందందే బర్మాలో ప్రవేశించకూడదు.

"బ్రిటిష్ సహాయాన్ని అర్థించడం బర్మా సరిహద్దుప్రజలకే హానికరం"

తమ దేశం సర్వస్వతంత్ర ప్రజారాజ్యం కాగలదని ఆంగ్ సాన్ హెచ్చరిక

రంగూన్, జూన్ 16: బర్మా తాత్కాలికప్రభుత్వ ఉపాధ్యక్షుడు, ఫాసిస్టు వ్యతిరేక ప్రజామండలి అధ్యక్షుడు ఆంగ్ సాన్, రాజ్యాంగపరిషత్తులోని సరిహద్దుప్రాంతాల ప్రతినిధులు తమ రాజకీయ భవిష్యన్నిర్మాణంలో బ్రిటిషువారిసహాయం ఎంతమాత్రమూ కోరరాదని హెచ్చరించాడు.

రాజ్యాంగ పరిషత్సమావేశంలో బర్మా స్వాతంత్ర్య తీర్మానాన్ని ప్రతిపాదించిన ఈబర్మానాయకుడు సరిహద్దు ప్రజలనుద్దేశించి ఇల్లా అన్నాడు.

"సరిహద్దు ప్రాంతాలు బర్మాయూనియన్‌లో చేరవచ్చు, చేరకపోవచ్చు. మేము మాత్రం బర్మాను సర్వస్వతంత్రప్రజారాజ్యంగానే ప్రకటిస్తాము. ఇందులో వెదిరింపుగాని, నిర్బంధంగాని ఎంత మాత్రమూ లేదు. తమ సోదరులతో కలిసి మెలిసి ఉంటారో లేకపోతే బ్రిటిషు సామ్రాజ్యవాదులతో చేయికలపుతారో స్వేచ్ఛగా బహిరంగంగా నిశ్చయించుకోవలసిన బాధ్యత మా సరిహద్దు సోదరులదే! మీరే విధంగా నిశ్చయించినప్పటికీ మామార్గంలో ఉన్న ఆటంకాలను లెక్కచెయ్యకుండా మేము పూనిన పనిని నెరవేర్చుకోవడానికి సిద్ధంగా ఉన్నాము. కాని మీరు బ్రిటిషు సహాయానికి ప్రయత్నించినట్లయితే అది మీకే హానికరంఅవుతుంది."

ఆంగ్ సాన్ ప్రతిపాదించిన తీర్మానంలో ఫాసిస్టు వ్యతిరేక ప్రజామండలి వారి రాజ్యాంగము సాయిదాలోని ప్రధాన సూత్రాలన్నీ ఉన్నాయి.

రాజ్యాంగ పరిషత్తులో ఆంగ్ సాన్ ఉపన్యాసం యావత్తూ సరిహద్దు ప్రజల నుద్దేశించినదే! ప్రస్తుత బర్మా యూనియన్ రాజ్యాంగరీత్యా తమ రాజకీయ భవిష్యత్తు విషయమై సరిహద్దు ప్రతినిధులు ఆతురతపడుతున్నట్లు ఆంగ్ సాన్ ప్రకటించాడు.

సరిహద్దు నిర్ణాయకసంఘ సమావేశంలో ఇదివరకు చేసిన వాగ్దానాలన్నీ తప్పక నెల్లిస్తామని సరిహద్దు నాయకులకు ఆంగ్ సాన్, హామీ ఇస్తూ ఇల్లా అన్నాడు.

"మేము మీకు వెలుసుబాటుచేశాము. ఇప్పుడు మీరు చీకట్లోకి పోవాలనుకుంటున్నారా? రాజ్యాంగ పరిషన్నిర్ణయాల నాధారం చేసుకుని అధికారప్రదానం విషయమై బ్రిటిషుప్రభుత్వంతో సంప్రతింపులు జరపాలనుకుంటున్నాను. సంప్రతింపులద్వారా అధికారప్రదానం శాంతియుతంగా జరగకపోతే తర్వాత మనం ఇతరమార్గాలు అవలంబించవలసి ఉంటుంది.

ఆంగ్ సాన్, ఉపన్యాసం అయిన తర్వాత ఆయన ప్రతిపాదించిన బర్మా స్వాతంత్ర్య తీర్మానానికి సరిహద్దు ప్రతినిధులు తమ ఆమోదాన్ని తెలియజేశారు.

కొబ్బరి, కొబ్బరి ద్రవ్యాలపై కంట్రోలు

కొబ్బరి, కొబ్బరి ద్రవ్యాలపై కంట్రోలు ప్రభుత్వము ఎత్తివేయుటకు తీవ్రముగా ఆలోచించుచున్నారని తెలియుచున్నది.

---

10 రోజులనుండి పెట్టుకున్న ఆశలు సంపూర్ణంగా భగ్నమైపోయినవి. ఈపథకంతోపాటు అమెరికా ఏమేమి రాజకీయ మరతులు పెడుతుందో వేచి చూడకుండానే "ప్రావ్‌డా" పత్రిక రష్యన్ దృక్పథాన్ని వివరించింది. హంగరీలో నూ, తూర్పు యూరప్‌లోనూ సోవియట్ విధానాన్ని విమర్శించటం అమెరికా మానివేయనిదే ఈపథకానికి రష్యా సహకారం దుర్లభం అని 'ప్రావ్‌డా' పత్రిక ఖచ్చితంగా వ్రాసింది.

ఈక్లిష్టపరిస్థితులలో రెపు జెవిన్ పారిస్‌లో సంభాషణలు జరుపనున్నాడు. మార్షల్ పథకానికి ఫ్రాన్సు బ్రిటన్లు వప్పుకుంటే రష్యాకు ఎదురుగా ఒక పశ్చిమ రాజ్యాలకూటమి ఏర్పడినట్లే అవుతుంది. కాని ఇది అమెరికా ఏకతోకి తెచ్చిపెట్టినదిగానే రష్యా మంకు పట్టు వల్లనే ఏర్పడినదని భావించవలసి వస్తుంది.

అమెరికా ఆర్థిక సహాయపథకంపై త్వరలో రష్యాతో బ్రిటిష్‌సంప్రతింపు

ఫ్రాన్సుతో సంభాషణకై బెవిన్‌పారిస్‌ప్రయాణం: మార్షల్ ప్రకటనమీద 'ప్రావ్‌డా' తీవ్రవిమర్శ

లండన్, జూన్ 16; యూరప్‌లోని దేశాల కన్నింటికీ ఆర్థిక సహాయం చేసే నిమిత్తం మార్షల్ సూచించిన పథకాన్ని గురించి త్వరలోనే బ్రిటన్ రష్యాలో సంప్రదింపులు ప్రారంభింపవచ్చునని లండన్‌లోని అధికారవర్గాలద్వారా తెలుస్తున్నట్లు రాయిటరు రాజకీయవిలేఖరి వ్రాస్తున్నారు.

బ్రిటన్ ఒక్క రష్యాలోనే సంప్రతింపులు జరుపుతుంది గాని ప్రత్యేకసమావేశాలు ఏమీ జరపాలని కోరదు. విదేశాంగశాఖామంత్రి బెవిన్ మంగళవారం మధ్యాహ్నం పారిస్ వెడతారు. అక్కడ ఫ్రెంచిప్రభుత్వంలోకూడా మార్షల్‌పథకాన్నిగురించి ఈయన సంప్రదిస్తాడట.

సోవియట్ విమర్శ

మాస్కో, జూన్ 16: ఆర్థికంగా సహాయంచేసి రాజకీయంగాఒత్తిడితీసుకురావాలనే ట్రూమన్ విధానానికి, మార్షల్ పథకం వంతపాటయేనని రష్యన్ కమ్యూనిస్టుపార్టీ పత్రిక "ప్రావ్‌డా" ఈనాడు వ్రాసింది. ఈవ్యాససారాంశం:

"ఇతర దేశాల ఆంతరంగిక వ్యవహారాలలో జోక్యం చేసుకోటానికే ఈ పథకం ఉద్దేశింపబడినది. హంగరీలాంటి ఏ దేశమైనా కుట్రదారులని నిర్ణయించిన ఎవరినైనా తమ ప్రభుత్వంలోనుండి తొలగిస్తే, వెంటనే ఈ అమెరికా ఆదేశంపై క్రోధం వెళ్ళగ్రక్కుతుంది. మొన్న పత్రికా విలేఖరుల సమావేశంలో మార్షల్ యూరోపియన్ రాజ్యాలంటే పడమటి ఆసియా, రష్యా, బ్రిటన్, యూరప్ అంతా కూడా ఈ ఆర్థిక సహాయ పథకం క్రింద కు వస్తాయని చెప్పాడు. కాని ఈ వివరీకరణ తూర్పుయూరప్‌లో వారు అనుసరిస్తున్న విధానానికి విరుద్ధంగా వుంది. మార్షల్ అన్నియూరోపియన్ దేశాలకూ సహాయంచేయ కుతూహలపడుతున్నప్పటికీ, రష్యా, తూర్పు యూరప్ దేశాలు అమెరికా సహాయంతీసుకోవడం యిష్టంలేక దాన్ని పొందటంలేదని అమెరికన్ ప్రజలు అనుకునేందుకు బహుశః యీ విధంగా చెప్పియుండవచ్చును. అనికూడా ప్రవదాపత్రిక వ్రాసింది.

ఐక్యరాజ్యసమితి ఆర్థిక సంఘం

జినీవా, జూన్ 16: యూరప్ సహాయానికి మార్షల్ సూచించిన పథకాన్ని ఆచరణలోపెట్టడానికి తోడ్పడాలని ఐక్యరాజ్యసమితి ఆర్థికసంఘం వారుతహతూహలపడుతున్నారని యిక్కడ అంటున్నారు. ఈ పథకంపట్టు తూర్పు యూరప్ దేశాలు ఎంతసుముఖంగావుంటే యిది అంతజయప్రదంకాగలదని భావిస్తున్నారు.

లండన్‌లో నిరాశాభావం

లండన్, జూన్ 16: మార్షల్ పథకంపై రష్యాతో బ్రిటన్ సాగించాలనుకొన్న సంప్రతింపులు విఫలమై తీరుతాయని ఇక్కడ భావించబడుతోందనిరాయిటర్ రాజకీయ విలేఖరి వ్రాస్తున్నాడు.

జూన్ 4 వ తేదీన హార్వర్డ్‌లో మార్షల్ తనపథకాన్ని బయటపెట్టాడు. ప్రాక్పశ్చిమ రాజ్యాలమధ్య ఏర్పడుతున్న అగాధాన్ని ఈ పథకం ద్వారా పరిష్కరించవచ్చునని ఎప్పటినుండో లండన్‌లో అంచనాపడుతోంది. నిరాశావాదులుమాత్రం ఈ పథకంతో రాజకీయపు మరతులు ఏమీ వుండవని ఖచ్చితంగా తేలిపోయేటంతవరకు రష్యా ఈ పథకానికి సుముఖంగా వుండదని చెప్పుతోనే వున్నారు; ఈరోజు ప్రవదా పత్రికలోని ఈవ్యాసం ద్వారా స్పష్టమైంది.

చక్కెర: సిమెంటు పరిశ్రమల స్థాపన

ప్రభుత్వ కార్యక్రమం

చెన్నపురి, జూన్ 16: మద్రాసు రాష్ట్రంలో కొన్ని ప్రాంతాల చక్కెర, సిమెంటు పరిశ్రమలను స్థాపించుటకు కార్యక్రమం సిద్ధపడినట్లు మద్రాసు మంత్రి శ్రీ యం. భక్తవత్సలంగారు యు. పి. వి. విలేఖరికి నేడు తెలియచేసిరి. శ్రీ భక్తవత్సలంగారు నేడు సాయంకాలము ఢిల్లీనుండి తిరిగివచ్చిరి.

ఢిల్లీలో మంత్రిగారు ఈ విషయమై భారత ప్రభుత్వ సభ్యులైన శ్రీ సి. రాజగోపాలాచారిగారితో సంప్రతించినారట.

మద్రాసు రాష్ట్రంలో అధికాహారోత్పత్తి ఉద్యమం గురించి డా॥ రాజేంద్రప్రసాద్‌తోనూ, ఇరిగేషన్ ప్రాజెక్టులను గురించి సి. హెచ్. భాభాతోనూ, మిలిటరీ గృహాలగురించి సర్దార్ బలదేవసింగుతోనూ సంభాషించినారు.

మదరాసు ప్రభుత్వోద్యోగుల వేతనాలు

మంత్రివద్దకు రాయబారం

చెన్నపురి, జూన్ 17: మద్రాసు ప్రభుత్వపు నాన్‌గెజెటెడ్ ఉద్యోగుల సంఘం తరపున సంఘాధ్యక్షులు కె. జగదీశయ్యర్, కార్యదర్శి జి. అరులయ్య, కోశాధికారి ఎ. రంగాచారిగార్లు నిన్న మధ్యాహ్నం ఆర్థికశాఖామంత్రి శ్రీ బెజవాడ గోపాలరెడ్డిగారికి ఒక నివేదిక సమర్పించిరి. క్రమేణా కేంద్ర ప్రభుత్వ నివేదికలోని ప్రతిపాదనలను తమకు అమలు జరపవలసిందనీ, రవాణాఖర్చు, ఇంటి అద్దె, మొదలైన భత్యాలను వెంటనే ఇవ్వవలసిందనీ నివేదికలో సూచించబడింది. వీనిలో కొన్ని విషయములను వివరీకరించుమా మరొక నివేదికను పంపవలసిందిగా మంత్రిగారు రాయబారులను కోరినారు.

కేంద్ర ప్రభుత్వోద్యోగాల నిమిత్తం పరీక్ష

చెన్నపురి, జూన్ 16: కేంద్ర ప్రభుత్వోద్యోగాల నిమిత్తం, పరిపాలనశాఖ, విదేశాంగశాఖ మొదలైన అన్ని శాఖలకూ జూలై 1 న పరీక్షలు ప్రారంభమగును. చెన్నపురిలో, సెనేట్ హౌస్ లోనూ, కెథెడ్రల్ హైస్కూల్ లోనూ (తిరువల్లిక్కేణి), చింతాద్రిపేట హైస్కూలులోనూ, సర్ ముత్తయ్యచెట్టియార్ హైస్కూలులోనూ (పరసువాకం) సుమారు 2000 మంది మద్రాసురాష్ట్ర అభ్యర్థులు పరీక్ష తీసుకోగలరు.

అసిస్టెంటు క్రౌన్ ప్రాసిక్యూటర్ల నియామకం

చెన్నపురి, జూన్ [illegible] అసిస్టెంటు క్రౌన్ ప్రాసిక్యూటర్ల నియామకం విషయమై గత ఏప్రిల్ 30 వ తేదీ ఉత్తరువును సవరణచేయుచూ, చీఫ్ ప్రెసిడెన్సీ మేజస్ట్రేటును సంప్రతించి పోలీసు కమీషనరు సిఫారసుచేయు అభ్యర్థులను ప్రభుత్వం నియమించగలదు. అని మద్రాసుప్రభుత్వం నేడు మరొక ఉత్తరువుచేసింది.

మధురలో అక్టోబరునుంచి మద్యనిషేధం

మధుర, జూన్ 15: మధురమిల్లు ఉద్యోగుల సంఘ ప్రారంభోత్సవంలో ఉపన్యసించుచూ మద్రాసు మద్యనిషేధ శాఖా మంత్రి డేనియల్ థామస్ మధురలో అక్టోబరునుంచి మద్యనిషేధం అమలు జరపబడునని ప్రకటించిరి.

ఉద్యోగ వార్తలు

చెన్నపురి, జూన్ 16: మద్రాసు పబ్లిక్ సర్వీసు కమిషన్, కార్యదర్శి రా. బ. పి. కె. జ్ఞానసంబంధంమొదల్యారు 6 మంది సాలపాటు సభ్యులుగా నియమింపబడిరి.

వారిలోనే పి. కృష్ణస్వామిచెట్టిగారు కార్యదర్శిగా పనిచేసెదరు.

వి. శ్రీనివాసఅయ్యంగార్ అసిస్టెంటు కార్యదర్శిగా నుండురు.

ఢిల్లీవాకంలో 11 మంది అరెస్టు

సభలనిషేధ ఉత్తర్వును ఉల్లంఘించి నగర పౌరసద్భావనమునుగూర్చి చర్చించుటకు 1-వ తేదీన ఢిల్లీవాకంలో సభ జరిపిన 11 మందిని పోలీసులు అరెస్టుచేసిరి. తర్వాత జామీనుపై విడుదల చేయబడిరి.

తూకపురాళ్ల బిల్లు

రాష్ట్రమంతటా ఏకంగాతూకపురాళ్లు కొలమానము ఉండడానికి బిల్లును తెచ్చేముందు వ్యవసాయమంత్రి మాధవమీనన్ గారు మద్రాసులోని నాల్గు వర్తకసంఘముల ప్రతినిధులను పట్టణ చిల్లర వర్తకసంఘము ప్రతినిధినీ, మాదుళాపురాష్ట్రముల ప్రతినిధులను ఒక వాడుకదారునూ ఈ నెలాఖరున ఒక సమావేశములో కలుసుకొని సంప్రదించవలసి నిశ్చయించిరి.

అర్బన్ కాలేజి ఫీజు

గవర్నమెంటు ఆర్బన్ కాలేజిలో విద్యార్థుల ఫీజు 100 కి 25 వంతులు ప్రభుత్వమువారు హెచ్చరించిరి.

గంటకు 200 మైళ్ళ వేగాన పోవుటకు

నరములకు దార్ఢ్యం ఉండాలి

పోటీ పందెములో గంటకు 200 మైళ్లదిందిన వేగములో పోవుటకు ఉక్కు తీగెలవంటి నరాలుండాలి. నిర్దుష్టమైన ఆరోగ్య శక్తులనుభవించు జనమన్నూ నరాలలో బలం వుండాలి.

మీ నరముల సముదాయముయొక్క బలాన్ని ఎప్పటి కప్పుడు తీయకుండా చూసుకొన నట్లయితే అది బలహీనత పొంది చెడిపోగలదు. అంటే మీరు "నరాలమీద జీవించటం" జరుగుతుంది.

నరాలమీద జీవించటం మానెయ్యండి నరములకు దార్ఢ్యం ఉండాలి



నెర్విటోన్ పుచ్చుకొనండి

సులభముగా సేవించుటకు మాత్రలరూపమునకూడదొరకును

AL 300

అలంబిక్ కెమికల్ వర్క్స్ కంపెనీ, లిమిటెడ్, బరోడా

ఉచితము : అమెరికన్ ఆటోమాటిక్ పిస్టల్ : ఉచితము

AMERICAN AUTOMATIC FREE

NO LICENCE REQUIRED

ఈ ఆటోమాటిక్ రివిటర్ పిస్టలు దొంగలను వన్యమృగాలనూ భయపెట్టును. ఆరు సంఖ్యల ప్రేల్చును. నిజమైన దానివలెనే పెద్దశబ్దము నిచ్చును. లైసెన్సు అవసరము లేదు. ధరలు ఒక్కొకటి రు 6-8-0, మొదలు రు 8-12-0 వరకు.

దానిని వ్యాప్తిపరచుటకు ప్రతిపట్టణములోను ఏజన్సీ స్థాపించదలచితిమి. నెలకు రు 500 లు పైగా సంపాదింపగోరువారు వెంటనే వ్రాయండి. కాంపిలుకొరకు 15 అణాల స్టాంపులుగాగాని, మనియార్డరుద్వారాగాని పంపండి. లేనిచో పిస్టలు పంపబడదు. ఏజంట్లకు ఉచితముగా ప్రతి పిస్టలుతోనూ పిస్టల్ ఆయిల్ బుడ్డిగూడా పంపబడును. 3 (2-31)

West Ind Traders (A.P.M.) P.B. No. 330 Lahore

మలేరియా, ఇన్‌ఫ్లూయంజా, తదితర జ్వరము లన్నిటికిని

బాట్లివాలా ఏగ్‌మిక్‌శ్చర్ మరియు మాత్రలు

వాడుడు. జ్వ. ఎం. ఎస్. డాక్టర్లచే ఆమోదింపబడినవి. కెమిస్టులందున్నవి. పదుకులందుకాల మూలరోగ దొరకును. పోర్ట్ పెయిడింగ్ ఏజంట్లు—

P. M. PATNI & Co, PRINCESS STREET, BOMBAY. 2. TEL. ADD. LIGATURE

తక్కువ ధరలు గొప్ప విలువ

స్టేన్సు వేయించిన కాఫీగింజలు కాఫీ పొడరును స్వంతముగా చేసుకొనువారికి, ఏరిన యిండియా బెర్రీస్ వేయించి సిద్ధపరిచినవి. భారీ మొత్తములు యేజంట్లకు వరపరా చేయబడును.

స్టేన్సు రెడ్ లేబిల్ శుభ్రమైన కాఫీ మంచి రుచి వాసన కలిగియుండును. జాగ్రత్తగా యేరినగింజలను నిపుణులైనవారిచే వేయించబడి పొడిచేయబడును. వెను వెంటనే వాటిని గాలిచొరకుండా ప్యాకింగు చేయుటవల్ల అవి మీ లేబిలుకు తాజాగా సిద్ధమగును.

ఇండియాలో టిన్ ప్లేటులకొరతవల్ల, మార్కెట్లకు సప్లయిలు గ్యారంటీ చేయలేము. ఖాళీటిన్నులు వాడుచేయవలసినదిగా ప్లాకిస్టులను కోరుచున్నాము. ఈ సందర్భంలో వాడుకదారుల సహకారం గూడ వాంఛింపబడుచున్నది. టిన్ ప్లేటు ఖాళీటిన్నులు మాత్రమే స్టాకిస్టులనుండి మేము తీసికొందుము.

స్టేన్సు రెడ్ లేబిల్ శుభ్రమైన కాఫీ, ముడికాఫీ.
3, 7, 14, 20 పౌండ్ డబ్బాలలో దొరకును.
పోర్ట్ యిండియా, కోయంబత్తూరునందు టి. స్టేన్సు అండ్ కో లిమిటెడ్ వారి ప్రాడక్టు.

స్పెషల్ ఫ్రీ డెలివరి ఆఫరులు :
మద్రాసు రాష్ట్రములోని ప్రదేశములకే.

ప్యాకింగు రైయినుద్వారా:
10 పౌ॥ సంచి ప్లాంటేషన్ రు. అ.
O/A బద్దముడికాఫీ 12-8

పూర్తి ఖరీదు ముందుగా మనియార్డరు ద్వారా యునైటెడ్ కాఫీ సప్లయి కంపెనీ లిమిటెడ్.. టి. స్టేన్సు అండ్ కో లిమిటెడ్.. మేనేజింగు యేజంట్సు, కోయంబత్తూరు పంపవలెను.

కుష్ఠు బొల్లి

కుష్ఠరోగాదులకు మావద్ద గ్యారంటీ చికిత్సకలదు వివరములకు: యస్. మల్లారెడ్డి అండ్ కో., గోపాలపురం, తూర్పుగోదావరి (Via) తణుకు. M. S. 2

అధికార దత్తతకు బ్రిటిష్ ప్రభుత్వ సన్నాహం

మంత్రివర్గ నిపుణులచే శాసనముసాయిదా రచన

లండన్, జూలై 15: ప్రస్తుతం ప్రతిపాదింపబడుతున్న బిల్లుద్వారా హిందూస్థాన్, పాకిస్థాన్ అధినివేశ ప్రభుత్వాలు యేర్పాటైన వెనువెంటనే, అధికారాన్ని భారతీయులకు వప్పగింతపెట్టే బ్రిటిషు ప్రభుత్వ పథకంలోని అంతిమవివరాలకు సంబంధించిన మరో బిల్లు పార్లమెంటు సమావేశంలో ప్రతిపాదింపబడుతుందని నాకు అధికార పూర్వకంగా తెలిసింది"అని రాయిటర్ రాజకీయ విలేఖరి ఫ్రేజర్ వైటస్ వ్రాస్తున్నాడు. ఇప్పుడు పార్లమెంటులో ప్రతిపాదం కానున్న యీ 20 నెలలజుల బిల్లుకన్నా, యిది చాలా దీర్ఘమైనదిగా ఉండేటట్లు కనిపిస్తోంది. ఇప్పుడు పార్లమెంటులో ప్రతిపాదింపబడనున్న బిల్లుకు అనుబంధంగా ప్రవేశపెట్టబడే బిల్లు : అయితే 1935 ఇండియా చట్టమంత స్థూలంగా, యీ బిల్లు ఉంటుందన్న సూచన యేమీలేదు. అధికారాన్ని భారతీయుల హస్తగతం చేసేందుకై నియోజితమైన బ్రిటిషు మంత్రివర్గ సంఘం బిల్లు నిర్మాణం, అధికారదత్తత కార్యకలాపాలను మహా చురుకుగా సాగిస్తోంది. శాసననిర్మాణ నిపుణులతోపాటు, యీ సంఘంలో 10 మంది మంత్రులుగూడా ఉన్నారు వారు; ప్రధాని అట్లీ, ఇండియా కార్యదర్శి లార్డు లిస్టోవెల్ పర్ స్టాఫర్డ్‌క్రిప్స్, రక్షణ శాఖామంత్రి ఎ.వి. అలెగ్జాండర్, నౌకాయాన శాఖామంత్రి లార్డు ఎడిసన్, ఇండియా సహాయ కార్యదర్శి ఆర్థర్ హెండర్సన్, కౌన్సిల్ ప్రెసిడెంటు ఆర్థర్ బాటమ్లీ, హెర్బర్ట్ మారిసన్, ఆర్థర్ గ్రీన్‌వుడ్ విలియంవిట్లీ, మున్నగు ప్రముఖులు. ఈ యేర్పాట్లలో, బ్రిటిష్‌ప్రభుత్వ కోశాధ్యక్షుడు డా॥ డాల్టన్‌గూడా ఎక్కువగా జోక్యం కల్గించుకోవలసి వస్తోంది. మారిసన్, గ్రీన్‌వుడ్, విట్లీగారలు శాసన రచనాప్రణాళికగా నియమింపబడ్డారు. ఈ కార్యనిర్వహణలో ఆర్థర్ గ్రీన్‌వుడ్ ప్రధానపాత్ర వహిస్తాడు. అధికారదత్తతకుగాను, ప్రస్తుతం ప్రధానమైనవాటికి సంకుచితం చేసి యిప్పుడు పార్లమెంటులో ప్రతిపాదింపబడనున్న చిన్న బిల్లుకు అనుబంధంగా, వెంటనే మరో బిల్లును, అధికారదత్తత వివరాలన్నింటిని జాగ్రత్తగా గుర్తించి పార్లమెంటులో ప్రతిపాదించవలసిన అవసరం ఉన్నదని అభిజ్ఞవర్గాలలో విచారించగా తెలస్తోంది.

హిందూస్థాన్, పాకిస్థాన్ అధినివేశ ప్రభుత్వాల నిర్మాణానికి బ్రిటిషు పార్వభౌమ బిరుదు విసర్జనతోపాటు, అధినివేశ ప్రతిపత్తి సృష్టఫలితంగా అవసరమైన రాజ్యాంగ మార్పులకు తగిన అధికార మివ్వడమే యీ బిల్లు ప్రధాన ఉద్దేశ్యం. ఈబిల్లు పార్లమెంటులో ప్రతిపాదించడానికి పూర్వం పరిస్థితులను ఎప్పటికప్పుడు వలసరాజ్యశాఖామంత్రి, అధినివేశ ప్రభుత్వాలకు తెలియపరుస్తూ ఉంటాడు. నేటి ఆమోదంమీదనే బిల్లు పార్లమెంటులో ప్రవేశపెట్టబడుతుంది. ముసాయిదా రచన పూర్తియై పార్లమెంటులో ప్రతిపాదింపబడడానికి పూర్వం లాంఛనప్రాయంగా అధినివేశాలు తమ ఆమోదం తెలియపర్చవలసి ఉంటుంది.

హిందూస్థాన్, పాకిస్థాన్ అధినివేశ ప్రభుత్వాలనిర్మాణం పూర్తియైన వెంటనే భారత కేంద్రప్రభుత్వ పరిపాలనానిర్వహణంపై యిప్పుడు బ్రిటిషుప్రభుత్వానికున్న అధికారము ఆధిపత్యము సంపూర్ణంగా భారతీయులపరమైపోతాయి. కాని ప్రధాన కేంద్రప్రభుత్వ స్వవిషయ నిర్వహణకుగాను 1935 ఇండియాచట్టాన్ని భారతదేశం యింకా అనుసరిస్తునే ఉంటుందని యిక్కడ అనుకొంటున్నారు. ఈ విషయమై యిక్కడివర్గాలు ఎక్కువ శ్రద్ధతో పంపిస్తున్నాయి.

రెండు అధినివేశభారత ప్రభుత్వాల నిర్మాణం పూర్తిఅవగానే, భారతదేశంపై బ్రిటిషు పార్లమెంటు ఆధిపత్యంఅంతం కాగలదనే విషయాన్ని రాజ్యాంగ నిపుణులు స్పష్టపరిచే ఉన్నారు. ఇండియా చట్టనిబంధనల ననుసరించవలసిన బాధ్యత, నిర్దిష్టమయ్యే ఫలానా తేదీనుండి సంపూర్ణంగా, హిందూస్థాన్, పాకిస్థాన్ ఉభయరాజ్యాంగపరిషత్తులపైన, ఆపిమ్మట ఉభయశాసనసభలపైన పడుతుందన్నమాట.

ఇండియా చట్టాన్ని సమ అభిమతానుసారం వినియోగించుకొనే అధికారం, ఉభయ రాజ్యాంగపరిషత్తులకు ఉంది. భారతదేశానికి యీచట్టం నిరుపయోగమని తోచినపుడు, యీ చట్టాన్ని పూర్తిగా త్రోసిపుచ్చే అధికారంగూడా ఉంటుంది.

సభలు - సమావేశాలు

నెల్లూరు జిల్లా రైతుసంఘ కార్యకర్త సమావేశం నెల్లూరులో ఈ 20 వ తేదీ ఉదయం 9 గం. కు సుబేదారుపేటలో పార్కుకు ఎదురుగావున్న పేడమీదజరుగుతుంది.

గుడివాడ తాలూకా యువజన కాంగ్రెస్ వర్కర్ల సమావేశం గుడివాడలో ఈ 20 వ తేదీ మధ్యాహ్నం 3 గం. కు తాలూకాకాంగ్రెసు కార్యాలయంలో జరుగుతుంది.

ఆంధ్రరాష్ట్ర ఆదిమాంధ్రమహాజనసభ ఈ 22, 23 తేదీలలోగుడివాడలో కమలాపతి పణ్ణాళంగారి అధ్యక్షతను జరుగుతుంది. మంత్రులు జేనియల్ థామస్, కార్మికశాఖ్యక్షులు పాల్గొంటారు.

ఆంధ్రరాష్ట్రఇన్‌స్యూరెన్సు ఏజెంట్ల సంఘకార్యవర్గసమావేశం బెజవాడలో ఈ 25-వ తేదీ సాయంత్రం 4 గం. కు రామమోహన లైబ్రరీహాలులో జరుగుతుంది.

ఆంధ్రరాష్ట్రనిర్మాణ కార్యక్రమసేవకుల, చేతివృత్తులవారి ప్రథమ మహాసభ చిత్తూరుజిల్లా దిగువమాఘంలో ఈనెల 20 వ తేదీన శ్రీ ఎస్. జి. రంగాగారి అధ్యక్షతను జరుగుతుంది. శ్రీ ప్రకాశం పంతులుగారు ప్రారంభోత్సవం జరుపుతారు.

రాష్ట్రకాంగ్రెసుసంఘ సభ్యత్వ ఉపఎన్నిక

కాకినాడ, జూలై 11: తూర్పుగోదావరిజిల్లా రాజోలు నియోజకవర్గమునుండి ఆంధ్రరాష్ట్రకాంగ్రెసు సంఘసభ్యుడైన యర్రాప్రగడ బాపిరాజుగారు రాజీనామా నిచ్చుటచే ఏర్పడిన శాశ్వతస్థానమునకు ఈ క్రింద వ్రాసిన కార్యక్రమప్రకారము ఎన్నిక జరుగును.

నామినేషనులు జూలై 24 వ, తేదీ పగలు 8—3 గంటలమధ్య జిల్లా కాంగ్రెసుసంఘ కార్యాలయములో తీసుకొనబడును. ఆరోజుసాయంత్రం 4-6 గంటల మధ్య స్క్రూటినీ జరుగును. అభ్యర్థులప్రకటన 25 వ తేదీన, అక్షేపణలు స్వీకరించుట 29 వ తేదీవరకూ, ఎన్నిక జూలై 6 వ, తేదీనా. ఫలితాలప్రకటన జూలై 8 వ, తేదీనా జరుగునని ఎన్నికోద్యోగి నీరుకొండ వెంకటరామారావుగారు వ్రాస్తున్నారు.

సేలంజిల్లాలో గవర్నరు పర్యటన

హూరూసూరు పశుగణశాల ప్రదర్శనము

మొరప్పూరు, జూలై 15 : గవర్నరు సర్ ఆర్థిబౌల్డు నైగారు సేలం కోయంబత్తూరు జిల్లాలలో పర్యటనము చేయుటకు ప్రైవేటు సెక్రెటరీ శ్రీ పి. గోవిందన్ నాయరు, ఎయిడ్ డీకాంప్ ఎరల్ పానాన్ గార్లతోనిన్నరాత్రి స్పెషల్ ట్రెయినులో మద్రాసునుండి బయలుదేరి యీ వాళ మొరప్పూరుకు వచ్చిరి. సేలం కలెక్టరు శ్రీ వి. వి. సుబ్రహ్మణ్యన్, జిల్లాపోలీసు సూపర్నెంటు రావుసాహెబ్ ఎం. కృష్ణయ్యశెట్టి గార్లు గవర్నరుగారికి స్వాగతమొసగిరి. స్టేషనులోనే హరూరుతాలూకా కాంగ్రెస్ ప్రెసిడెంటు ఒక మహమ్మదీయప్రముఖుడు గవర్నరుగారికి హారములు వేసిరి. హరూరు పంచాయితీబోర్డు తరపున ఒక సన్మానపత్రం సమర్పింపబడినది.

గవర్నరుగారు ఉదయం 8-30 గంటలకు హూరూరు బయల్దేరి 11 గంటలకు అక్కడి ప్రభుత్వ పశుగణశాలకు చేరుకున్నారు. మార్గంలో ధర్మపురిలోను పాలకోడ్ లోను గవర్నరుగారికి ప్రజలు స్వాగతము లొసగిరి.

లేడీ నైగారు మొదట అనుకొన్న ప్రకారం గవర్నరుగారితో స్పెషలులో బయల్దేరలేదు. నిన్న ఉదయం విమానంలో బెంగుళూరువెళ్ళి అక్కడనుండి యీ ఉదయం హూరూరువచ్చిరి. గవర్నరు దంపతులు తరువాత హూరూరులోని ప్రభుత్వపశుగణశాలను తనిఖీచేసిరి. ఈ పశుగణాభివృద్ధిశాలయందు మంచి రకము సింధిఆవులు, కాంగయన్ జాతి ఆవులు హాల్లికార్ జాతి పశువులు, ఆంబోతులు, కలవు. ఇక్కడ పెంచబడ్డ ఆంబోతులు ఒక్కొక్కటి రూ 400 కు అమ్మకమగుచున్నదనియు, యీ పశుగణశాల నిర్వహణకు ప్రభుత్వం సాలుకు 2½ లక్షలగ్రాంటు యిస్తున్నదనియు పశువులకు పోషణకు సాలుకు రూ 40000 వ్యయమగుచున్నదనియు పాలు, వెన్న జున్ను మొదలగువాటిని విక్రయించడంవల్ల వేరు ప్రతిఫలం చేకూరుచున్నదనియు గవర్నరుగారికి తెలుపబడెను. ఈ పశుగణాభివృద్ధి కేంద్రంలో మంచిరకం ఉన్నితీయుటకు వీలయ్యేగొర్రెలను పెంచుచున్నారు. బల్లారిరకం గొర్రెలబికనీరురకం. గొర్రెలు దాటించి వేరొకగొర్రె ఒకటిని సృష్టిస్తున్నారు. ఇదిగాక యిక్కడ కోళ్ళపెంపకము కూడా యిక్కడ సాగుచున్నది. గవర్నరు దంపతులు ఇదంతా చూసి మహదానందమును వెలిబుచ్చిరి. మేజరు టి. మురారి, డిప్యూటీ మున్నగు అధికారులు గవర్నరు దంపతులకు అక్కడి వ్యవహారములను వివరించి చెప్పిరి.

అనంతరం గవర్నరు దంపతులు పశువుల సూరులో పట్టుపురుగు పెంచే కేంద్రమును దర్శించిరి. చెన్నరాజధాని అంతటిలోనూ యీ కేంద్రమే పెద్దది. ఇక్కడ పెంచే పట్టుపురుగులను కోయంబత్తూరు గుడియాత్తం ఫాక్టరీలకు యితర సేలంజిల్లాకు సప్లయిచేయడమగుచున్నది. పట్టుపురుగునుండి పట్టునూలు తయారగు పద్ధతిని శ్రీ ఏ. టి. జానకిరామ్ మొదలియారుగారు గవర్నరు దంపతులకు వివరించి తెలిపిరి.

సేవప గవర్నరు దంపతులు కలెక్టరుతో విందారగించి సాయంత్రం హూరూరు నుండి బయల్దేరి కృష్ణగిరి మార్గాన మొరప్పూరు చేరుకున్నారు.

రాత్రి 7-30 కు స్పెషలులో బయల్దేరి రాత్రి 9-30 కు సేలంజంక్షను చేరిరి.

రాపలెను

శ్రేష్ఠమైన చౌక సిగరెట్లకు, అగ్గిపెట్టెలకు ఏజంట్లు కావలయును. కాంపిల్సుకు ఉచిత క్యాటలాగుకు వ్రాయుడు. యు.ఎస్.ఎ. ఫౌంటెన్ పెన్నులు, సిగరెట్ లైటర్లుగూడా దొరకును. 5 (2-33)

NATIONAL INDIA CICARETTE Co, Beadon Road, Lahore.

యౌవ్వనశక్తిని తిరిగి సంపాదించండి

యౌవ్వనశక్తిని తిరిగి పొంది జీవిత సౌఖ్యం అనుభవించాలంటే ప్రఖ్యాత కాయకల్ప ప్రవీణుడైన డాక్టర్ ఎ. జి. వాల్‌ను సంప్రదించండి. మీరుగాని, మీ వారుగాని నరముల దౌర్బల్యము, ఆరోగ్యభంగము, శక్తినష్టము మొదలైన రోగాలవల్ల బాధపడుతుంటే వెంటనే బోంబే హాస్పిటల్ (మన్నడివద్ద) 1/71, బ్రాడ్వే, జి. టి. మదరాసులోగాని, 232, హారన్ రోడ్డు, బొంబాయి 1, లోగాని, చికిత్సపొందండి. ఆదివారాల్లో ఉదయం 8 మొదలు 12 గంటలవరకున్ను మిగతా రోజుల్లో ఉదయం 8 మొదలు 12 గంటలవరకున్ను సాయంత్రం 5 మొదలు 7 గంటలవరకున్ను ఆస్పత్రి తెరచివుంటుంది. జవాబుకు తపాలు బిళ్లలు పంపవలయును.

నోటిఫికేషన్

మద్రాసు సివిల్ లేబర్ యూనిట్లలోనివారుగాని, వారితరఫువారు: దౌర్బల్యములేదా మరణమునకు సంబంధించిన పరిహారములక్లెయిమ్లులు మీరు అన్ని క్లెయిములు, క్రింద కనుబరచిన తేదీలలోగా, అసిస్టంటు రికార్డు ఆఫ్ మద్రాస్ సివిల్ లేబర్ యూనిట్సు, ఫోర్టుసెంట్ జార్జి, మద్రాసువారికి చేరుపంపవలెను. గడువు తేదీలు దాటినతర్వాతవచ్చు క్లెయిములు అంగీకరించబడవు.

యూనిట్ నంబర్లు. 27,37,40 ఎం. సి. ఎల్. యులు.	30-6-1947
యూనిట్ నంబర్లు. 29, 31 ఎం. సి. ఎల్. యులు.	31-7-1947
యూనిట్ నంబరు. 33 ఎం. సి. ఎల్. యు.	31-8-1947
యూనిట్ నంబరు. 36 ఎం. సి. ఎల్. యు.	29-2-1948
యూనిట్ నంబర్లు. 35,38,44 ఎం. సి. ఎల్. యులు.	31-3-1948

ఫోర్టు సెంట్ జార్జి, మద్రాసు, తేది 9—6—1947.

పి. ఆర్. నారాయణఅయ్యర్
అసిస్టంటు రికార్డు ఆఫీసరు.



మన ఆహారంలో శరీరదార్ఢ్యతకై ప్రొటీన్లు, విటమిన్లు, ఖనిజలవణాలు ఇంతింత ఉండాలన్నమాట తెలిసేకూడా లోపాలను గమనించకుండా మనరలవాటు అయిన ఆహారమును చూత్రమే తీసుకుంటాము.

మన ఆహారములో సాధారణంగా విటమిన్లూ ఒరటి రెండు ఖనిజలవణాలూ మొదలైన శరీర రక్షణకు కావలసినవి లోపిస్తున్నాయి. ఈ లోపం తీర్చడానికే అనేక విటమిన్ల సారమిశ్రమములో మెర్లెక్ వారి "మల్టివిటమిన్" అనే బిళ్లలు తయారయాయి. ఇదిగాక ప్రొటీన్లు మొదలైన యితర మూలవస్తువులు లోపించినచోట కావలసిన ఇతర పోషక ఆహారాలున్నాయి. అందుచే మీరు అలవాటు పడ్డయే ఆహారమే తీసుకున్నా లోపాలను సవరించుటకు మెర్లెక్ వారి పోషకఆహారములను తీసుకొనుట ఆరోగ్యానికి అత్యావశ్యకమని శాస్త్రవేత్తలు చెబుతున్నారు.

మెర్లెక్ న్యూట్రిమెంట్సు

మీ ఆహార పదార్థాలను సమపాలనంచేయును

సవివరాలను ఈ క్రింది వారినడగండి.
మెర్లెక్ న్యూట్రిమెంట్సు అండ్ ఫార్మాస్యూటికల్సు, లిమిటెడ్
99, ఎ. ఆర్మీనియన్ స్ట్రీట్ జి. టి. మద్రాసు.

MNP.44 Telu

ఎయిర్‌మెక్ రేడియోలు

నమ్మకమైనవి, ఏరికోరినవి, స్వరసౌష్ఠవం కలవి



ఎయిర్‌మెక్ రేడియోలతో ప్రపంచకమంతా మీ మునివ్రేళ్లమీద వుంటుంది.

Airmec RADIOS

* మోడలు ఎటియస్ వాట్లు. 7 వాల్వులు, 4 బేండ్ బాండ్, ఎసి రిసీవరు 10-545, మీటర్లు, రేడియో ఫ్రీక్వెన్సీ "మాజిక్ ఐ" కంటికి కనబడునట్లు కృతిమార్పుకు సూచనలు గలవు. 4.3 వాట్లు పవరుగల 10" స్పీకరు. వేగముగా ట్యూన్, చేయుటకు వీలైనది. ధర రూ. 650/-.

మార్కెటులో విచారించితే, ఇప్పుడు వచ్చే కొత్త రేడియోలన్నీ ఇంచుమించుగా ఒకేధరలో వున్నట్లు మీకు తెలుస్తుంది. కాని, ట్యూన్‌చేసి చూస్తే, ఎంతో తేడా! యుద్ధానికి పూర్వము వచ్చే రేడియోలయొక్క ధ్వని, రాగము మీకు సంతృప్తికరముగా యుంటే మంచిదే. కాని, రేడియో పరిశ్రమ పొందిన పరిశోధనల మార్పులతో స్వచ్ఛమగు ధ్వని మంచి రాగము పీటిని మీ యింటిలో విశాలంచేసి, ఎయిర్‌మెక్ కొత్త మోడలే పరిపూర్ణమైనది. వర్తకులు దీనిని మీకు వినిపించుటకుగాని, మీరు ట్యూన్ చేసి వినుటకుగా మిక్కిలి సంతోషింతురు.

ఈ క్రింది రకములు కూడా కలవు.

* ఎటి ఎస్ 536 వాట్లు, 5 వాల్వులు, 3 బేండ్ బాండ్లు, ఎసి రిసీవరు 13-550 మీటర్లు 4½ వాట్లు పవరుగల 8" స్పీకరు వేగముగా ట్యూన్ చేయుటకు వీలైనది. ధర రూ. 495/-	* ఎ టి ఎస్ 535 వాట్లు, 5 వాల్వులు, 3 బేండ్ బాండ్లు, ఎ సి రిసీవరు 13-550 మీటర్లు 4½ వాట్లు పవరుగల 8" స్పీకరు ధర రూ. 475/-	* యు టి ఎస్ 646 వాట్లు, 6 వాల్వులు, 4 బేండ్ బాండ్లు, ఎసి/డిసి రిసీవరు 10-545 మీటర్లు 3-8 వాట్లు పవరుగల 10" స్పీకరు వేగముగా ట్యూన్ చేయుటకు వీలైనది. ధర రూ. 650/-

మద్రాసు ప్రెసిడెన్సీ, తిరువాంకూరు, కొచ్చిన్, హైద్రాబాదు సంస్థానములకు సోల్ డిస్ట్రిబ్యూటర్లు:
మెసర్సు మైసూరు యేజన్సీస్, లిమిటెడ్., 18, అంగప్పనాయక్ వీధి, జి. టి., మదరాసు.

మైసూరు ఎయిర్‌మెక్ లిమిటెడ్.

—DIK-

ఒకసారి కొలినాస్ వాడటం మొదలు పెట్టింతరువాత దానిమీద మీకు ఎంతో ఇష్టం కలుగుతుంది. కారణాలు:

అది చక్కగా శుభ్రపరుస్తుంది. పెదుగు పెడగొట్టకుండా మీ పళ్లకు వుండే పసుపు రంగుని పారద్రోలి మీ పళ్లకు ప్రకాశం కలిగిస్తుంది.

మంచి రుచికలిగినది. నోటికింపైన మిక్కుటంగా లభించే కొలినాస్ మందు మీ నోటిని చక్కగా పరిశుభ్రపరుస్తుంది.

వాడటానికి చౌక. కొలినాస్ వాడుకలో వ్యర్థమేమి లేదు. ప్రతిసారీ మీరు వాడాలిసినది అరంగుళం మేరమాత్రమే.

కొలినాస్ వాడండి 80 దేశాల అభిమానాన్ని చూరగొన్నది

X.305 Telugu.

రాయదుర్గం తాలూకా కణేకల్ మజరా గంగలాపురంలో వుండిన జంగం మహాంతయ్య-వయస్సు 50, బోడితల, పొడుగాటిమనిషి, మే 23 తారీకు 27 తులముల బంగారు 3 గజ్జెలతో పరారీ అయినాడు. ఇతని స్వగ్రామం కైచూరుజిల్లా కలముల్ల గ్రామమనియూ కుంగానిగ వాడని తెలిసినది. ఆచూకీ ఇచ్చినవారికి బహుమతులివ్వబడును.

గంగలాపురం, కణేకల్ పోస్టు. జూన్ 13, 1947 } హులుగళి పెద్ద తిమ్మప్ప,

EDUCATIONAL

Raja Lakhamgauda Law College Belgaum.

RE OPENS ON THE 20TH June 1947. The College is affiliated to the Bombay University. Students that have passed Inter Arts, Science, or Commerce Examinations of a recognised University are admitted to the 1st M. B. Class, The course extends over two years only.

'Applications to the College and Hostel are received in the College office from 5th June 1947"

PRINCIPAL,
45, Thalakwadi.

ఎం. అండ్ ఎస్. ఎం. రైల్వే.

చీఫ్ ఇంజనీరు, మద్రాసువారిచే

బెల్లారిజిల్లా, బల్లారి సబ్ డివిజన్‌లో, ఈ రైల్వే మీటర్‌గేజి సిస్టము కు, (హోస్పేట-కొత్తూరు; గుండాలోర్డు-సామిహల్లి; బల్లారి-రాయదుర్గ బ్రాంచీలు కలుపుకుని గుంటకల్లు నుండి గడగ్ వరకు) పెయింటింగ్ సెన్సు కాంట్రాక్టుకు, 1947 సం॥ జూలై 15-వ తారీఖు మంగళవారం మధ్యాహ్నం 12 గంటలవరకు సీల్డు టెండర్లు తీసుకొనబడును.

సెట్టు 1-కి రు 10/-లు చెల్లించి దరఖాస్తు చేసినచో టెండరు ఫారములు ఇతర డాక్యుమెంట్లు యివ్వబడును.

టెండరు 1-కి రు. 500/-చొప్పున ధరావసు సొమ్ము ముందుగా చెల్లించవలెను.

ఉబ్బసం మందు

మహత్తర శక్తికలిగిన

"నరి జనమయ కొండమూలిక" ఒక మోతాదు 3-7-47 రేటి పార్టబిలాషి తీసుకుంటే ఉబ్బసమును పూర్తిగనివారించును. సక్తియైన అడ్రసులో ఇంగ్లీషులో వ్రాయండి.

Manager,
SRI SATI ANUSUIYA AYURVEDIC
Sewa Ashram, Chitrakot, (Banda) U. P.

Build Health A Joy

అంటురోగాలబారినుండి కవచంలా ప్రాణాన్ని రక్షించడమే గాకుండా లివర్ బబ్బులు పేగు వ్యాధులు నేత్రరోగాలను నివారిస్తుంది.

LACTOLAN PUT YOU RIGHT

CALCUTTA CLINICAL RESEARCH
6 CHOWRINGHEE ROAD CALCUTTA

బ్రాంచి: సైత బాల్టి, నాగపూర్.

రూ 10000 బహుమతి

మా బ్రాక్ - హెయిర్ ఆయిల్ (రిజిస్టర్డు) వాడితే, వెంట్రుకలు తుమ్మెద రెక్కలవలె నల్లపడి, శాశ్వతంగా నిలచును. ఇది మా స్వామిజీవల్ల ప్రసాదింపబడినది. మెదడుకు మంచి బలమిచ్చును. వెంట్రుకలను రాలనీయదు. దృష్టిని పెంపొందించును. మెదడును చల్లపరచును. ఖరీదు బుడ్డి 2-8-0 లు. మూడు బుడ్లు రు 6-8-0 లు. (పూర్తి మోతాదు)



ఈ నూనెను వ్యాప్తిపరచుటకు ఒక ఫ్యాన్సీ బొమ్మల చేతి గడియారం, ఒక న్యూగోల్డు వుంగరం ప్రతిబుడ్డితో ఉచితంగా యివ్వదలచినాము.

నోటు:—నచ్చకపోతే ఖరీదు వాపసు చేయబడును. మూడు బుడ్లకు పూర్తి మోతాదు) పోస్టేజి వుచితము. 4 బొమ్మల చేతిగడియారాలు 4 వుంగరాలు ఉచితము, ఆశాభంగం నొందకుండ నేడే వ్రాయుడు, జాబులు యింగ్లీషులో వ్రాయుడు. 8 (2.72)

LONDON C. CO., (A. P. M.) P. B. 165, LAHORE.

లివరజన్

లివర్‌ను బాగుగాపనిచేయించు నట్టి టానిక్

స్టాండర్డ్ ఫార్మస్యూటికల్ వర్క్సు లిం., కలకత్తా

"ముస్లిములు ఎడల యూనియన్ రాష్ట్రాలు న్యాయంగా ప్రవర్తించాలి"

గౌరవాదరాలు తగ్గరాదని గాంధిజీ హెచ్చరిక

న్యూఢిల్లీ, జూన్ 16: "రాష్ట్రీయ మంత్రివర్గములయందలి మహమ్మదీయులను ఇదివరకు యెంత ఆదరణతో చూచుచుండిరో ఇకముందు గూడ అంత ఆదరణతోనే చూచవలెను. పాకిస్థాను రాష్ట్రము లేమిచేసినను యూనియనులోని రాష్ట్రములు మహమ్మదీయ సోదరులయెడల న్యాయముగాను, ధర్మముగాను ప్రవర్తించుననీ, యూనియనులోని రాష్ట్రములు చేతల మూలమున నిరూపింపవలెనని చెప్పుచున్నాను. పాకిస్థాను యేర్పడినంతమాత్రమున మహమ్మదీయుల యెడలను, ఇతర మైనారిటీలయెడలను మన గౌరవాదరములు యెంతమాత్రమును తగ్గరాదు." అని గాంధిమహాత్ముడు నేటి సాయంకాల ప్రార్థనానంతరసభలో హెచ్చరించెను.

"నేను మౌనవ్రతమువలంబించియుండిన రోజున బాబూ పురుషోత్తందాస్ టాండన్ గారు నాకడకేతెంచిరి. నేను ప్రస్తావించిన ఒక లేఖలో తన విషయమై ప్రస్తావనయున్నట్లు ఆయనచదివి భారతస్త్రీలకును పురుషులకును ఆయుధములు నుపయోగించుటలో శిక్షణగరపవలెనని తానుగావించినవాదము నన్నెందుల కళినిపాతమువలె తాకనో తెలిసికొనగోరిరి. ఆయుధములుపయోగించుటలో శిక్షణగరపు విషయమై తానుచెప్పినమాటలు యథాతథముగానే ప్రచురింపబడినవని ఆయన అంగీకరించెను. కాని దెబ్బకు దెబ్బకొట్టు సిద్ధాంతములో తనకు నమ్మకమున్నట పరిగణింపబడగూడదని ఆయన చెప్పెను. దెబ్బకు దెబ్బకొట్టు సిద్ధాంతము రుష్టమైనదని ఆయన భావించెను.

నాప్రస్తావన టాండన్ గారికి సంబంధింపక పోయిన ను ఆ సిద్ధాంతమును టాండన్ గారు నిర్ద్వంద్వముగా తిరస్కరించినందుకు సంతసించితిని. దెబ్బకు దెబ్బ వేయు సిద్ధాంతమును గూర్చియు, ఆయుధములనుపయోగించువిషయమున యెట్టి హద్దులు పెట్టవీలగునను విషయమై ఆయన భావములను బహిరంగముగా తెలుపగలందులకును నేను ఆయనను ఆహ్వానించితిని. బలహీనులుగాక బలవంతులును, ధైర్యవంతులును అగువారు అనుష్ఠింపదగిన అహింసాధర్మమును వ్యాపింపజేయుటకు ఆశక్తులనైయుంటినని నిన్నటిసభలో నేను అంగీకరించియుంటిని. ఇట్లు గీకరించుటవల్ల ఈ పరమధర్మమును యే విధముగా అలవరుచుకొనవలెనో నాకు తెలియదని తలపరాదు. తన అంతరంగములో, తన హృదయకమలములో భగవంతుడు సుప్రతిష్ఠితుడైయున్నాడను జ్ఞానులు యిందులకు త్యావశ్యకము. ఇట్టిజ్ఞానమును సంపాదించుటకు దేవాలయములకు వెళ్ళనవసరములేదు. దేవాలయములకు వెళ్లుటయని దానికర్థముకాదు. దైనందినము రామభజనమును భక్తితో గావించుట అత్యంత సులభోపాయమను టకెట్టి సంశయములేదు. ఈ రామభజనను కొన్ని నియమములతో చేయవలసియున్నది. లోటానకోట భారతీయులర్థిమైన ఒకానొక సమయమున రామ్, ఖుదా, అల్లా, యహోవా మున్నగు భగవన్నామములను భజించెదరని యనుకొనెను. కాని ఈ భజనచేయువారు సురాపానము, జారత్వము, జూదమాడుట చీకటిబజారు వ్యాపారముచేయుట మున్నగు వ్యసనములనుండి విముక్తి కానివారైన యెడల ఈధ్యానము నిరర్థకము. అనగూడ ప్రసంగము అనున, కనుక బలవంతు లనష్ఠింపదగిన అహింసకు ఒక కార్యక్రమము తయారుచేయబడి యుండలేదని చెప్పుటకంటె అట్టి అహింసను అనుష్ఠించుటకు భారతదేశము సిద్ధముగా లేదని చెప్పుట యెక్కువ సమంజసముగా నుండును. బలవంతు లనష్ఠింపదగిన అహింసకు నేను పైని వివరించిన కార్యక్రమము ఎ హీనులకైన సంకల్పింపబడిన అహింసయంటి ఆకర్షణీయముగా నుండని చెప్పుట న్యాయసమ్మతముగా నుండును. ప్రతిదినము నా ప్రార్థన ఫలకు హాజరగువారైనను మన నిత్యజీవితములలో బలవంతు లనష్ఠింపదగిన అహింసను అనుష్ఠించి యితరులకు మార్గదర్శకముగా నుండెదరు గాకయని ఆశించుచున్నాను.

పండిత శుక్లాగారి ఉపన్యాసము

ఏ. ఐ. సి. సి. వారు తీర్మానము గానించినది నిన్నటే. కాని ఒక నాగపూరు పత్రికనుండి చించిపంపిన రెండు వార్తలు నాకుచేరినవి. వానిలో నొకటి ॥ శ్రీ॥ ప్రధాని పండిత శుక్లాగారి ఉపన్యసించినట్లు ప్రచురింపబడిన వార్త. రెండవది పండిత శుక్లాగారి ఉపన్యాసమును విమర్శించు వార్త. ప్రధాని యిట్లు ఉపన్యసించనని వార్త తెలుపుచున్నది.

"మహమ్మదీయుల విజ్ఞానము, మతము వేరని, పాకిస్థానులో ఇస్లామిక్ ధర్మశాస్త్రము అమలుచేయబడునని జిన్నాగారు చెప్పుచుండిరి. ఇట్టి పరిస్థితులలో మహమ్మదీయేతరులు పాకిస్థాన్‌లో జీవించుట కష్టమగును. బ్రిటిషు ఇండియాయందలి మైనారిటీప్రాంతములలో ఒక కోటి ముప్పదిలక్షలు హిందువులుండ బ్రిటిష్ ఇండియా యందలి హిందూ ప్రాంతములలో మూడుకోట్ల మహమ్మదీయులున్నారు. వీరు ఉప్రాంతములలో అనేకతరములనుండి యున్నారు. వీరిస్థితి యేమగును? వారు పరాయివారుగా భావింపబడెదరు. వారికి పౌరపత్వహక్కు లుండవు. వారివిధ్యకై యిస్తు డొసంగబడుచున్న గ్రాంట్లు ఆపివేయబడును. తమ ద్రవ్యముపై వారు ఆధారపడి యుండవలెను. తన ప్రక్కను కూర్చున్న మంత్రి హసన్ గారిని చూపి నవ్వులాటపు ప్రధాని యిట్లు చెప్పెనని వార్త తెలుపుచున్నది. "డా॥ హసన్ గారు మంత్రివర్గమును విడిచి వెళ్లవలసి యున్నది. ఇంతేగాదు ఆయనను వార్ధాలోనే యుండనివ్వము. పాకిస్థానులో ఆయన ఆశ్రయము పొందవలెను. హిందూస్థానులో నివసించు ముస్లిములకు మత స్వాతంత్ర్యమును, విజ్ఞాన స్వాతంత్ర్యమును మేము అంగీకరించినప్పటికి శాసనసభలలో గాని, ఉద్యోగములలో గాని వారికి ప్రాతినిధ్యమువుండదు. వారు తమ సంస్థలను తామే నిర్వహించుకొనవలెను. ప్రభుత్వగ్రాంట్లకు వారు అర్హులైయుండరు."

పండిత శుక్లాగారిట్లుపన్యసించెనని తెలుపు వార్తను పురస్కరించుకొని మహాత్ముడిట్లనెను.

"శుక్లాగారి విధముగా చెప్పిరనువార్త నిజమేయైనయెడల, ఆయన హాస్యధోరణిలో మాట్లాడియున్నప్పటికి, అది అత్యంత శోచనీయమే యగును. తమకై పన్నిన వలలో యూనియను రాష్ట్రములు పడరాదు. రాష్ట్రీయ మంత్రివర్గములయందలి మహమ్మదీయులు యిదివరకెంత ఆదరణతో చూడబడుచుండిరో యిప్పుడు గూడ అంత ఆదరణతోనే చూడబడెదరని, పాకిస్థాను రాష్ట్రము లేమిచేసినను తమ మహమ్మదీయ సోదరులయెడల న్యాయముగాను, ధర్మముగాను ప్రవర్తించెదరని భారత యూనియనులోని రాష్ట్రములు చేతలవల్ల నిరూపింపవలెను. పాకిస్థాను స్థాపితమైనంతమాత్రమున ముస్లిములయెడలనూ, ఇతర మైనారిటీలయెడలను గౌరవాదరములు తగ్గరాదు. మనలో మనకు కలహములు పెట్టుటకు విదేశీయపాలకులు యేర్పరిచిన ప్రత్యేక నియోజకవర్గములవంటివానికి యిది వర్తింపదు." (ఆ. ప్రె.)

తిరువాన్‌కూరు, హైదరాబాదుల స్వాతంత్ర్య ప్రకటన

లండనులో ఆదుర్దా

లండన్, జూన్ 16: హైదరాబాదు, తిరువాన్‌కూరు సంస్థానముల స్వాతంత్ర్య ప్రకటనల మూలమున యిప్పుడు భారతదేశములో అధికారదత్తశక్తి జరుగుచున్న రాయబారములలో చిక్కులు హెచ్చునను ఆదుర్దాను నేడు లండనులో వెలడింపరని రాయిటర్ రాజకీయ పరిశీలకుడు వైటక్ తన తెలుపుచున్నాడు.

ఈ ప్రకటనలకు ఏ. ఐ. సి. సి. ప్రతికూలముగా నుండెనని నేడు ఇండియా నుండివచ్చినవార్తలు స్పష్టము చేసినవి. సంస్థానములు స్వాతంత్ర్యం ప్రకటించి, ఇతర భారతదేశముతో సంబంధము లేకుండావుండు హక్కును ఏ. ఐ. సి. సి. వారు తిరస్కరించిరి. విదేశములు యిట్టి స్వాతంత్ర్యమును అంగీకరించుట శత్రు చర్యగా పరిగణింపబడునని పండిత నెహ్రూగారు ప్రకటించిరి. భారత సంస్థానములు ఒక్కొక్కటిగా గాని, వర్గములుగా చేరిగాని ప్రస్తుత రాజ్యాంగపరిషత్తులోనికి, లేదా మునిసిపాలిటీకు ప్రాతిధ్య మిచ్చుటకు పృష్ఠింపబడనున్న క్రొత్తి ప్రజాప్రతినిధి పరిషత్తులోనికి ప్రవేశింపవలెనని బ్రిటిషు అధికారులు వాంఛించుచున్నారు. ఈ కారణముచేత ఈరెండు పరిషత్తులలోనికి ప్రవేశింపగోరినవర్గములు భారతదేశములో కొన్నియుండుట బ్రిటిషువారికి సంతాపకారణము కాకతప్పదు. క్రొత్త రాజ్యాంగ పరిషత్తు స్థాపితముకాగానే ఈరెండు సంస్థలు బ్రిటిషు ఇండియా యందలి అన్ని ముఖ్య మతములవారి ప్రతినిధి సంస్థలైయుండును. ఇవి హిందూస్థాన్, పాకిస్థాన్ సమస్యలన్నిటిని మాత్రమేగాక సంస్థానములయొక్కయు, సంస్థాన ప్రజలయొక్కయు సమస్యలనుగూడ ప్రజాసత్తాక సూత్రానుసారముగా పరిష్కరింపజాలియుండునని బ్రిటిషువారు తలచుచున్నారు.

ప్రస్తుత సమయమున బ్రిటిషువారి ప్రధాన కర్తవ్యము హిందూస్థాన్, పాకిస్థాన్ అధినివేశములకు అధికారముద్రతిచేయుట యనిలండన్, న్యూఢిల్లీ నుండివచ్చినవారలు స్పష్టముగా సూచించుచున్నవి. ఈ కారణముచేత సంస్థానములు స్వతంత్రముగా నుండు సంకల్పమును ప్రకటించుట అకాలములో జరిగినదని, రాజప్రతినిధి యొక్కయు, భారత నాయకుల యొక్కయు, బ్రిటిషు ప్రభుత్వము యొక్కయు పనిని సులువుచేయునది కాదని రాజకీయవర్గములలో అభిప్రాయము ప్రబలియున్నది.

రెండు అధినివేశములకు అధికారమును దత్తముచేయుపని అత్యంతముఖ్యమైనదని, ఎంతముఖ్యమైన వైనప్పటికి తక్కిన సమస్యలన్నియు అప్రధానమైనవని యిచ్చట భావించుచున్నారు. ఇది యిట్లుండ సంస్థాన సమస్యవిషయమై బ్రిటిషువారి వైఖరిలో మార్పేమియు లేదు.

హంగరీ సమస్యపై అగ్రరాజ్యాల వ్యతిరేక పరిణామం ఏర్పడే సూచన

లండన్, జూన్ 16: హంగరీ అంతరంగిక వ్యవహారాల్లో రష్యా జోక్యం కలిగించుకుంటున్నదని అమెరికా, బ్రిటనులు తెలియజేసి, ఆక్షేపణలను సోవియట్ ప్రభుత్వం అంగీకరించనందువల్ల, రష్యాకూ, మిగతా అగ్రరాజ్యాలకూ స్పర్థలు కలిగే సూచనలు కనపడుతున్నవని రాయిటర్ రాజకీయవిలేఖరి వ్రాస్తున్నారు. దీనివలన యూరపు రాజ్యాలకు అమెరికా చేయబోయే ఆర్థికసహాయంలో రాకీయాలు ఇమిడివున్నదీ లేనిదీ తేలుతుంది. దీనివల్ల యూరపుకు అమెరికా ఆర్థికసహాయం చేయవలెననే మార్షల్ అభిప్రాయానికీ, కమ్యూనిస్టులకు అమెరికా ధనసహాయం ఇవ్వకూడదనే ట్రూమన్ నిర్ధారణకీ ఘర్షణ తప్పదు.

తూర్పు, మధ్యయూరపు రష్యన్ రాజ్యాలతో చేయవలసిన కూటమికి పట్టుదలవల్ల ఈ ఘర్షణ తప్పనిసరి కలుగుతుంది. మంగళవారంనాడు పారిస్‌లో జరిగే సమావేశంలో ప్రస్తుత పరిస్థితులు సమీక్షించి ఆర్థికసహాయానికి రాజకీయ నిబంధనలను ఏర్పరచేందుకు బ్రిటిషు, ఫ్రెంచి విదేశాంగమంత్రులు ప్రయత్నింపవచ్చును.

"విచారణకు హంగరీ సమ్మతిస్తుంది"

న్యాయశాఖా మంత్రి ప్రకటన

బుడాపెస్టు, జూన్ 17: మొన్న హంగరీలో ఏర్పడిన ప్రతిష్టంభనను గూర్చి అగ్రరాజ్య చర్యపట్ల అంగీకారంతో, ఐక్యరాజ్య సమితి యాజమాన్యాన విచారణసంఘం ఏర్పడితే, అన్ని వివరాలు ఆ సంఘంవారుట వుంచటానికి హంగరీ ప్రభుత్వం సిద్ధంగావుందని హంగరీ న్యాయశాఖామంత్రి, సోషలిస్టు డెమొక్రాట్ ఇస్జ వాన్‌కిస్ అన్నాడు.

అటువంటి విచారణయే జరిగినచో ఆ విచారణలో తాను పాల్గొనగోరినదానని బట్టి మాజీప్రధాని నగీ, యిద్దరూ వ్యాపారాయపరిషత్తు నాయకుడు టిబర్ ఎస్ వాస్టుల అమెరికా పంపుకు వెళ్ళగోరుతుందని వారు తెలుపు నాగీ వెరొక ప్రభుత్వాన్ని ఏర్పరుస్తానని భయం లేదనీ లేదు. కాని తూర్పుయూరప్‌లోని దేశాల పట్ల అమెరికా చూపుతున్న వైఖరి ఆందోళనకరంగా వుందని ఈయన విలేఖరులతో అన్నాడు.

ఫ్రీడమ్‌పార్టీ ప్రకటన

బుడాపెస్టు, జూన్ 17: హంగరీలో ప్రతిపక్షాలపక్షంలో ఒకవర్గమైన స్వాతంత్ర్య పక్షం (ఫ్రీడమ్‌పార్టీ) జాయకుడు డెజో సుక్ హంగరీ ప్రభుత్వాన్ని పోలీసురాజ్యం అని గత వారం నిందించాడు. తన పార్టీ పక్షాన్వాపై ప్రభుత్వంతో సాగుతున్న సంప్రదింపులు ముగిసేటంతవరకు తను ఏమీ మాట్లాడనని ఈయన ప్రభుత్వానికి వాగ్దానం చేశాడట. తన పార్టీ మీటింగులను దేశంలో చాలచోట్ల గూండాలు చెదరగొట్టారనీ, దీని పట్ల హంగరీ ప్రభుత్వంయొక్కయూ, కమ్యూనిస్టు పోలీసులయొక్కయు వైఖరి ఏమిటో తెలియటంలేదనీ ఈయన అన్నాడు.

నిన్న ఈ పార్టీవారి సభలో, ఈ పార్టీవారికి ఇంకొక పార్టీవారికి కొట్లాటలు జరిగినవి. పోలీసులువచ్చి శాంతి నెలకొల్పారు.

ఇప్పుడే దొరుకుతుంది.

కాస్టిక్ సోడా

పరములకొరకు, 4 అణాల పోస్టేజి స్టాంపులతో, ఇంగ్లీషులో వ్రాయండి.

ది ఇంటర్నేషనల్ ఎజన్సీస్,
16, గోవిందప్ప నాయుడు వీధి,
మద్రాసు 1.

ఇండియన్ బ్యాంక్ లి.

హెడ్ఆఫీసు: మద్రాసు.

బ్యాంకు హెడ్ఆఫీసులోను, బ్రాంచీలలోను పూడ్చు, బాలంసు పెలలకు రు 10,000/-లు అంతకు మించిన మొత్తాలకు మాత్రమే తక్కిన శీర్షికలకు మామూలుగా ఇప్పుడు స్వీకరింపబడుతవి.

3 నెలలు సంవత్సరానికి 2½%

4 నెలలు సంవత్సరానికి 2½%

కె. గోపాల అయ్యర్,
సెక్రటరి, మద్రాసు.

IBN/102.

DEAFNESS

Partial or total-complicated with head noises and other troubles - how long and what causes-cured radically and permanently in four weeks by our safe sure world - wide reputed and tested Herbal home-treatment. Guaranteed cent per cent success. Particulars on request Please Correspond in English.

Kamala Works (A P) Panchpota, Bengal

బట్టలను రోగములేక పోనుంచుటకు నూతన పద్ధతియ

కార్బినో

టాల్ సంరక్షిణి



క్రిమిసంబంధరిత్వద్ద దొరకును.

వెనుకంజ వేయవద్దు బిస్మాగ్ తీసికొనుము

ఆరోగ్యానికి శ్రేయస్కరంగా వుందా? ఆయాసము, తిన్నది ఇరుకా ఇత్తడి ఉదరసంబంధమగు వ్యాధులతో బాధపడి అనేకవేలమందిలో ఎవరు గూడా బాగుపడలేదు, ప్రతిసారి భోజనాంతరము, బిస్మాగ్ తీసుకొనండి. వెంటనే మీ జబ్బులన్నీ మాయమవుతాయి. బిస్మాగ్ (బైసురేటెడ్ మెగ్నీషియా సమ్రహవాసము) పొడరుగాగాని, బిళ్లగాగాని, సేవించడానికి బాగా వుంటుంది. అధికాంశములు అల్లోపతీ అన్నివ్యాధులనుండి రక్షణ నివ్వగలదు.

అందరు కెమిస్టులవద్ద దొరకును.



నిరుపయోగమైన ఇమిటేషనులు గురించి జాగ్రత. రిజిస్టర్డు ట్రేడ్‌మార్కు కొరకు చూడండి.

ఇండియాలో సోల్ డిస్ట్రిబ్యూటరులు:
Geoffrey Manners & Co., Ltd.
బొంబాయి, కలకత్తా, మద్రాసు, లాహోరు.

మహనకామేశ్వరి లేహ్యం

ఇది సిద్ధమహిమ, నిర్కాంక్ష, నిస్పృత్తవ, శుక్రవస్త్రము అతిమాత్రము మొదలగువాటిని పెంచి, మంచి ఇనుమును వీర్యపుష్టిమును కలిగించుటలో అద్భుతమయినది 2 డబ్బాలు రూ॥ 20 తులముల డబ్బా రు 2/- పోస్టేజి ప్రత్యేకము.

వి. శ. ఏ. అండ్ కంపెనీ,
ఆయుర్వేదసమాజం, పురిదేవి (నెల్లూరుజిల్లా)

చిట్టి పేకాట నాయొక్క ప్రియమైన కాలహరణము

ఖాళీయగు సేను లీల్లాటాడునపుడు నాచేతికి సులభముగాను మరియుమృదువుగాను వుండు నేలమంటి చిల్లపేకాట బావలెను అందువలనే నేను ఎల్లప్పుడును యూనైటెడ్ చిల్లపేకలను కోరెదను

48 రకములయందు ప్యాకు ఒక్కటికి రూ 1-8-0నుండి రూ 1-8-0 వరకునుదొరకును మియొక్క స్టోర్ పాపయందు విక్రయించుచు

తయారుచేయువారు
యునైటెడ్ ప్లేయింగ్ కార్డు కంపెనీ
11, ఆక్స్ స్ట్రీట్ మద్రాసు 3

680

Kirloskars

పేరొందిన సామానులు
- నాగళ్లు
- డిటాచ్‌బుల్ కేటర్లు
- పంపులు
- ఎలెక్ట్రిక్ మోటార్లు
- కేన్ క్రషర్లు



ప్రతిచోట డీలర్లు నలరు

KIRLOSKAR BROTHERS, LTD. KIRLOSKARVADI

ఎం. అండ్ ఎస్. ఎం. రైల్వే.

నువ్వుల నూనె, ఉప్పు, సీకాయ సప్లై చేయుటకు టెండర్లు.

ఎం. అండ్ ఎస్. ఎం. రైల్వే గ్రెయిన్ షాపులకు 1947 సం॥రం ఆగస్టు నెలలో నువ్వుల నూనె, ఉప్పు, సీకాయ సప్లై చేయుటకు క్రింద చెప్పిన వివరంగా సూపర్ స్క్రైబ్ చేసి, సీల్డ్ కవర్లలో విడివిడిగా టెండర్లు స్టోర్స్ ఇన్ఛార్జి మేనేజరు (గ్రెయిన్ షాప్స్) వారికి 30-6-1947 తేదీ సాయంత్రం 3 గంటలవరకు తీసుకొనబడును.

ప్రతి సరుకులోనూ కావలసిన మొత్తములు క్రింద చూపబడినవి

సరుకు	కావలసిన మొత్తము	నెల్లించవలసిన సరాసరి సొమ్ము	టెండరు కవరుమీద వ్రాయవలసినది
నువ్వుల నూనె	175 టన్నులు	రు. 3,500/-	GS/OR/83/XIV.
ఉప్పు	9000 ఇంపీరియల్ మణాలు	రు. 250/-	GS/OR/307/V.
సీకాయ	50 టన్నులు	రు. 500/-	GS/252/OR/93.

ప్రతి సరుకును టెండర్లు విడి విడిగా నిర్ణీతఫారములలో సంపవలెను. టెండరు ఫారం కాపీ ఖరీదు రు. 1/- ఈ సొమ్ము మద్రాసు, పార్కు టౌన్‌లోని యీ రైల్వే షేప్-మాస్టర్ అండ్ కాషియర్ గారికి చెల్లించవలెను. టెండరు ఫారము ఖరీదు క్రింద చెల్లించిన సొమ్ముకు షేప్-మాస్టర్ అండ్ కాషియర్ గారి అడ్రసుకు పంపవలెను

టెండరు ఫారము ఖరీదు క్రింద చెల్లించిన సొమ్ముకు షేప్-మాస్టర్ అండ్ కాషియర్ గారిచ్చిన యీ యబడే రశీదును సరుకు సంతకము దారుని ఆఫీసులో చూపించి, సప్లయికి సంబంధించిన షరతులు నిబంధనలతో కూడా టెండరు ఫారములను పొందవచ్చును. టెండరు ఫారము ఒకరికి మరియొకరు మార్చుకొనగూడదు. దానిఖరీదు వాపసుచేయబడదు

Madras. 14-6-47

DY GENERAL MANAGER. (Grain Shops)



చర్మ మిమ్ములను దుర్బలపఱచును. మందుచున్న చర్మపుపొఱలు మిమ్ములను సులభముగా, జ్వరాసి - న్యూమోనియాల వాతపడ వేయును. విషనివారక ఆఘ్రాణగుళికలైన పెప్సును సేవించుము.

అవి మీ నోటిలోకరిగి, గొప్ప ఔషధిరసముల బయల్వెడలించును. అవి శ్వాసనాళాలా ఊపిరితిత్తులలోనికి గొంపోబడి దగ్గునుత్తేజించి, ఊపిరి నడలించి చర్మపుపొఱలను మెత్తపఱచును. కఫమునుపలచపరిచి, అంటువ్యాధులనుండి రక్షించును.

పెప్సు తీసికొనుము.

విషనివారక ఆఘ్రాణ గుళికలు

ఎల్లప్పుడు దగ్గర నుంచుకొనుడు.

అంటువ్యాధులందరివద్ద దొరకును.

డి స్పో జ ల్సు

రీజియనల్ కమిషనర్ (డిస్పోజల్సు) సదరన్ సర్కిల్, యునైటెడ్ ఇండియా లైఫ్ బిల్డింగ్సు, ఎస్ప్లనేడ్, మద్రాసు

వేలాం అమ్మకం - రద్దు

మిగిలిపోయిన స్టోరులను ఆవధిలోని 206 వి. ఎ. ఎ. డి. కద్ద 1947-వ సంవత్సరము ఈ 23-వ తారీఖు ఉదయము 10 గంటలకు అమ్మబడు నెడ్యూలు కావడిన వేలము ఇందుమూలముగా రద్దు చేయబడినది.

ఇంకను వేలము దారుల ప్రకటన కొరకు చూడుడు.

ఎ. వి. ఎస్. వారి "లుకోరియా క్యూర్"

స్త్రీల సమస్త గర్భాశయ వ్యాధులకు దివ్యౌషధము.

90 మాత్రల ప్యాకెట్టు రు. 2-8-0 - ప్యాకింగ్ పోస్టేజి అదనం.

ఆయుర్వేద వైద్యనిలయం,

రామానాయుడుపేట, — మచిలీపట్నం.

శ్రీనివాస మెడికల్ స్టోర్సు — రాజమండ్రి,

శివరాం & సన్సు — మచిలీపట్నం.

బెజవాడ మెడికల్ స్టోర్సు — బెజవాడ.

ఉచితము ఉచితము



ఆటోమటిక్ ఆరుగుళ్ల పిస్తోలు

లైసెన్సు అవసరం లేదు

జాటకాలు, సినిమాలకు, ఆపాయ సమయములలో కొంగలను భయపెట్టడానికి మంచి పుపయోగకరము. క్రేల్చినపుడు పొగ, మంటలు వచ్చును. నిజమైన రివాల్వరు వలె వుంటుంది. సైజు 7½" × 4" బరువు 15 ఔన్సులు ఖరీదు రు. 8/- ఒక డజన్ గుండ్లు (ఆలంకారికము) ఉచితము. అనవసరపు ఒక డజన్ గుండ్లు రు 2/- స్పెషల్ కాపర్ అక్సిడైజ్ నెం 666 రు, రు 10/- అదనము రు 1/2/-లు. ప్రతి ఆర్డరుతో రివాల్వరు సూచి బుక్కు ఉచితము. నచ్చకపోతే ఖరీదు వాపసు. జాబులు ఇంగ్లీషులోనే వ్రాయాలి. 2 (2-46)

IMPERIAL CHAMBER OF SCIENCE, (A. P. M.) P. B 61, (LAHORE)

సంస్థానాల విపరీతవైఖరి

డాక్టర్ పట్టాభిగారి విమర్శ

ఆదివారం నాటి అఖిలభారత కాంగ్రెసు కమిటీలో డాక్టరు పట్టాభి సీతారామయ్యగారు సంస్థానాలకు సంబంధించిన తీర్మానమును ప్రతిపాదించిరి. పండిట్ నెహ్రూ ఈ సందర్భంలో చేసిన ప్రసంగం నిన్నను ప్రకటింపబడినది. మిగత వచ్చినవరాలు ఇచట ప్రచురించడమైనది.

తీర్మానాన్ని ఆమోదించిన పిమ్మట సభవారు లేచి లేచారు. అనంతరం, కార్యవర్గం సంస్థానాలగురించి కావించిన తీర్మానంపై సభ్యులు చర్చ ప్రారంభించారు. డా॥ పట్టాభి సీతారామయ్యగారు తీర్మానాన్ని ప్రతిపాదిస్తూ ఈ మాసాంతంలోగా ఇంకా అనేక కొత్త సంస్థానాలు రాజ్యాంగ పరిషత్తులో చేరిపోతవనేమాట నిస్సంశయమన్నారు.

"రాజ్యాంగ పరిషత్తులో ఇదివరకటి నుంచీ పాల్గొంటున్న సంస్థానాలకూ ఇకముందు పరిషత్తులో చేరాలను కుంటున్న సంస్థానాలకూ ఈ తీర్మానం అభినందనలు అర్పిస్తున్నది అయితే పరిషత్తులో చేరడానికి ముందు వెనకాగుతున్న ఇండోర్ లాంటి సంస్థానాలు కొన్ని ఉన్నవి; తాము స్వతంత్ర మాతామని బాహాటంగా ప్రకటించిన తిరువాన్కూరు హైదరాబాదు లాంటి సంస్థానాలు కూడా కొన్ని ఉన్నవి. భోపాలు కూడా స్వాతంత్ర్యం ప్రకటించుకోవాలని చూస్తున్నదని వార్తలు వస్తున్నవి.

బ్రిటిషు ప్రభుత్వం బ్రిటిషు రాష్ట్రాల నుండి వైదొలగిపోగానే, ఆ ఈ సంస్థానాలమీద బ్రిటిషు ప్రభుత్వానికున్న సార్వభౌమాధికారం అంతరిస్తుంది. కాని సంస్థానాలు అప్పుడు స్వతంత్రమాతనిని బ్రిటిషువారు కూడా అనలేదు. బట్లర్ కమిటీవారు "సార్వభౌమాధికారం" అన్న పదాన్ని నిర్వచించడానికి ఎంతో యాతన పడి చివరకు ఎలాగైతేనేమి ఒక నిర్వచనం చేయగలిగారు. అది ఏమిటీ అంటే "సార్వభౌముడికి ఉండే సంపూర్ణాధికారం పేరె సార్వభౌమాధికారము" అని ఈ అనిర్వచనీయమైన సార్వభౌమాధికారాన్ని వినియోగించి బ్రిటిషువారు సంస్థానాలను అంతరంగిక సంక్షోభాలనుండి సంరక్షిస్తూ వచ్చారు. బ్రిటిషువారు దేశంలోంచి వైదొలగిన పిమ్మట బ్రిటిషు సార్వభౌమత్వం అంతరిస్తుంది; అయితే కేంద్రప్రభుత్వానికి ఉన్న సార్వభౌమాధికారం పోగు, చరిత్ర, అనుభవము, సిద్ధాంతాలు అన్నీ కూడా ఈ అభిప్రాయాన్నే బలపరుస్తవి.

సంస్థానాలకు రెండురకాల హక్కులున్నవి. ఒకటి సంపూర్ణ పరిపాలనాధికారం (సారెంట్టీ); రెండు స్వేచ్ఛ (ఇండిపెండెన్సు). యుద్ధం ప్రకటించడానికిగాని, శాంతి ఒప్పందములు సంధిచేసుకోడానికిగాని ఉండేహక్కును "స్వేచ్ఛ" అనవచ్చును. ఇది పూర్తిగా ప్రజలకే చెందుతుంది. ఇక రెండవది, సంపూర్ణ పరిపాలనాధికారం; ఇది సంస్థానాధిపతికీ ప్రజలకూ కూడా చెందుతుంది. నిజానికి హక్కు స్వతన్త్రగా ప్రజలదేనని చెప్పవలసి ఉన్నది. కాని ప్రజల అనుమతిమీద సంస్థానాధిపతి ఈ పరిపాలనాధికారానికి ఒక శిరోభూషణంగా అలంకారప్రాయుడై ఉండడానికి అభ్యంతరం లేదు.

కాబట్టి తిరువాన్కూరు మున్నగు సంస్థానాలు స్వాతంత్ర్యం ప్రకటించుకోడం అర్థరహితమైన ఆడంబరమే అవుతుంది; ఇది వట్టి అవివేకమూ, అసమర్థనీయమూ అయిన దండుగపని. "తనకు స్వతంత్రమనేహక్కు ఉన్నదని" ప్రకటించుకున్న హైదరాబాదు త్వరలో సరియైన దోవకు లాగబడని ఆశిస్తున్నాను.

హైదరాబాదు కంటె తిరువాన్కూర్ ఒక అడుగు ఎక్కువ వచ్చినదిండి; తిరువాన్కూరు తనకు స్వతంత్రమయే హక్కు ఉన్నదని ప్రకటించుకోడమే కాకుండా తాను స్వతంత్రమై తీరుతానని కూడా ప్రకటించింది. విద్యాసంస్కారాలు గల తిరువాన్కూరు ప్రజలు దివానుకు సమాధానం చెప్పకుండా విడిచిపెట్టారు. వారు ఈ అవమానాన్ని సహించి ఊరుకుంటారని నేను అనుకోను."

సర్ సి. పి. రామస్వామి అయ్యరుగారు ఇప్పటికైనా చేసినతప్పు దిద్దుకొని సరియైన మార్గానికి రావలెనని పట్టాభిగారు విజ్ఞప్తిచేశారు. తిరువాన్కూరు సంస్థానంతోనే గాకుండా మిగతా అన్ని సంస్థానాలతోనూ కూడా కుంకాలు, రెవిన్యూలు ఇత్యాదిగల ఆదాయాల పంపకం విషయమై ఉభయపక్షాలకు న్యాయమైన విధంగా ఒప్పందములు చేసుకోవడానికి పరిషత్తు సిద్ధంగా ఉన్నదని పట్టాభిగారు అన్నారు; వేరుపడిపోతామని బెదిరించడం కేవలం భారతసమితితో లాభదాయకమైన ఒప్పందములు సాధించాలనే ఉద్దేశ్యంతో సేగనక అయితే, ఇది అనవసరమైన ప్రయాసఅనీ, సంస్థానాలు ఇటువంటి నిరర్థకవాదాలు, భయాలు పెట్టుకోనవసరం లేదనీ పట్టాభిగారు ఉద్బోధించారు.

తీర్మానాన్ని బలపరుస్తూ శంకరరావ్ దేవ్‌గారు ఇలా ఉపన్యసించారు: "స్వాతంత్ర్య పోరాటంలో కాంగ్రెసు ఎన్నడూ సంస్థానాలనూ బ్రిటిషు ఇండియానూ వేరుగా చూడలేదు. కాంగ్రెసు యావద్భారతదేశ స్వాతంత్ర్యం కోసమూ పోరాడింది. కాంగ్రెసు కృషిఫలితంగా దేశానికి స్వాతంత్ర్యం రాబోతున్న ఈతరుణంలో, కొందరు సంస్థానాధిపతులు తమదేరాజ్యమనీ, తామే సంపూర్ణాధికారులమనీ అంటున్నారు. కాంగ్రెస్ ఈవాదానికి సుతరామూ అంగీకరించజాలదు. సంస్థానాలయొక్క ఆంతరంగిక ఆర్థిక వ్యవస్థలోనూ ఆంతరంగిక రాజకీయాలలోనూ అనవసరంగా ప్రమేయం కల్పించుకోవాలనే ఉద్దేశ్యం కాంగ్రెసుకులేదు. కాని ప్రజేచ్ఛకు విరుద్ధంగా ఏ సంస్థానాధిపతియైనా తన సంస్థానాన్ని భారతసమితిలో చేరనివ్వకుండా అడ్డుపడితే కాంగ్రెస్ సహించి ఊరుకోదు. ఏ సంస్థాన ప్రజలూ భారత సమితిలోంచి విడిపడిపోవాలని కోరడంలేదు. ఈ విషయంలో నాకు అణుమాత్రమైనా సందేహం లేదు. ఏ సంస్థానాధిపతియైనా స్వాతంత్ర్యం ప్రకటించుకొన గోరేయెడల, రెఫరెండం జరిపి ప్రజలకూడా తన అండన ఉన్నారని ఆయన మున్ముందుగా నిరూపించాలి. సంస్థానాధిపతులు నామమాత్ర అధిపతులుగానే వ్యవహరించవలసిఉంటుంది. దేశకాలపరిస్థితుల ప్రాబల్యాన్ని తప్పించుకోడం అసంభవం. యుగధర్మాన్ని గుర్తించని సంస్థానాధిపతులకు స్వతంత్ర భారతదేశంలో తావులేదు. అజిత్ ప్రసాద్ జైన్, శిక్‌లక్పతిసింగ్, సుశీలాచందర్ దేశ్, మోహన్ సింగ్ సాసీ, శ్రీమతి రామ్ దులారీ సింహా; అబుల్ ఘనీఖాన్, సిబ్బన్లాల్ సక్సేనాగారలు తీర్మానానికి సవరణలు ప్రతిపాదించారు. అజిత్ ప్రసాద్ జైన్‌గారి సవరణ వీగిపోయింది; మిగతా సవరణలు ఉపసంహరింపబడినవి.

సేఠ్ గోవిందదాస్‌గారు తీర్మానాన్ని బలపరచారు. "పాకిస్తాన్‌కు మనం అంగీకరించాము కాబట్టి సంస్థానాలను కూడా యూనియన్‌లో చేరవలసిందని నిర్బంధించకూడదని కొందరు అంటున్నారు. యీ వాదం నాకు ఏమాత్రమూ నచ్చలేదు. ప్రజేచ్ఛకు విరుద్ధంగా సంస్థానాధిపతులు ప్రవర్తించినట్లయితే, వారి ఇష్టాయిష్టాలను మనం పాటించనవసరంలేదు. స్వయంనిర్ణయాధికారం ప్రజలదే గాని సంస్థానాధిపతులది కాదు. సంస్థానాలను గురించిన తీర్మానంపై చర్చ సమాప్తంచేస్తూ డా॥ పట్టాభిగారు ఇలా అన్నారు: "స్వాతంత్ర్యం స్వాతంత్ర్యం అని కబుర్లు చెబుతున్న సంస్థానాధిపతులను దిన్లవాను తమతమసంస్థానాలలో రెఫరెండం జరపవలసిందని సవాలు చేస్తున్నాను. రెఫరెండం పరపడానికి వారు సిద్ధంగా ఉన్నట్లయితే రెఫరెండం ఫలితానికి కట్టుబడి ఉండడానికి మేమూ సంసిద్ధంగానే ఉన్నాము." పట్టాభిగారి ఉపన్యాసానంతరం తీర్మానం ఏకగ్రీవంగా ఆమోదించబడింది. అనంతరం రాష్ట్రపతి ఆచార్య కృపలాని ఉపన్యాసం చేశాడు. ఉపన్యాసం పరేచోట ప్రచురించబడింది. అ. భా. కాంగ్రెసు కమిటీ సమావేశం రాత్రి ఎనిమిదిగంటలకు సమాప్తమైంది.

కదిరితాలూకా అవసరాలు

కదిరి రాజకీయసభ గతవారం నల్లచెరువులో సమావేశమై ఈ క్రింది తీర్మానములు చేసెను. అధ్యక్షుడు ప్రారంభోపన్యాసాలు నిన్నటిపత్రికలో ప్రకటింపబడినవి.

నిరంతరప్రజాసేవచేయుచు ఈజిల్లాలో కాంగ్రెసు ఉద్యమమునకు పట్టుగొమ్మయై యుండిన శ్రీ కటారుగొళ్ల నారాయణరెడ్డిగారి అకాలమరణమునకు శోకించుచు వారికుటుంబమునకు సానుభూతి తెల్పుచున్నారు. దేశభజనమునకు నిరసించుచు విధిలేక ఇప్పుడు సమ్మతించినను ముందు వీటిని ఏకముచేయు పద్ధతుల నన్వేషించవలెను. గ్రామ ఆహారకమిటీలు నిష్పక్షపాతముగా వర్తించలేదు. గానమరల ప్రజలచే ఎన్నికలు జరిపించవలెను. పొరుగు జిల్లాలలోవలెనే, ఈ జిల్లాలో కూడా ధాన్యపు ధరలను హెచ్చించవలెను. ప్రొక్యూర్‌మెంటు విషయములో పేదవారిని పీడించుట పాటియైనది. కాన అట్టి అక్రమములు మన్నించి వారికి ఏడాడికి కావలసిన భత్యములు సేద్యపుకర్చు వదలిపెట్టి మిగిలిన ధాన్యముతో సేకరించవలెను. ఈ తోడు, మద్దిలేటి ప్రాజెక్టులు నిర్మించి వ్యవసాయము విస్తరింపవలెను. కదిరి తాలూకాలో బాటలు మరమ్మతు చేయించి వైద్యాలయములు హెచ్చు చేయవలెను. దత్తమండలములను నిజాములో చేర్చు ప్రయత్నము ఎవరు చేసినను అది అక్రమము. మండలములో సంచారం చేసి ప్రజల ఇబ్బందులు తెలిసికొనక జిల్లా కాంగ్రెసు నిర్ణయమునకు విరుద్ధముగా మంత్రిత్వమును తీర్మానము చేయుటకు తోడ్పడిన ఈ జిల్లా శాసనసభ్యులలో కొందరు, ప్రజ విశ్వాసము గోల్పోయిరి కాన వారు తమ పదవులకు రాజీనామా నివ్వవలెను. ప్రకాశంగారి మీదను వారి వెనకటి మంత్రివర్గము మీదను ప్రజలకు సంపూర్ణ విశ్వాసము కలదు.

కాంగ్రెసు సేవాదళ శిబిరం

పళాసా కాశీబుగ్గ, జూన్ 14: పళాసాలోని కాంగ్రెసు సేవాదళ శిబిరమందు శిక్షణ పొందుచున్నవారు బారువా, సోంపేట, కవిటి, ఇచ్ఛాపురములను సందర్శించుటకు ప్రస్థానముగా వెడలి చేడు తిరిగివచ్చారు. జిల్లా కిసాను కాంగ్రెసు అధ్యక్షులు పాలకృష్ణగారును, జిల్లా కాంగ్రెసు అధ్యక్షులు రహీమాన్ ఖానుగారును కాంగ్రెసు సేవాదళములో నివారికి కావలసిన సౌకర్యములను కలుగజేసిరి. ప్రతిచోటను సేవాదళమువారి శిక్షణ ప్రదర్శనములు చేయబడెను. పలకొలదిజనులు వచ్చిచూచిరి. సర్దారు లచ్చన్నగారు ప్రతిచిల్లాలోను తాలూకాలోను గ్రామంలోను సేవాదళము నేర్పాటు చేయవలెనన్నారు. సేవాదళ శిబిరమునందు తిరిగి రాజకీయ విషయములగూర్చిన పాఠములు జరగుచున్నవి.

ఆంధ్రరాష్ట్ర యువజన కాంగ్రెసు

ఆంధ్రరాష్ట్ర యువజన కాంగ్రెసు అధ్యక్షుడు సూరపనేని రామశేషగిరిరావుగారిట్లు ప్రకటించుచున్నారు. యువజన కాంగ్రెసు సంఘ సభ్యులను చేర్పించుటకు 1947 సం॥ మే నెల 31 తేదీవరకు అవకాశమివ్వబడినది. రాయలసీమవారి కోరిక ననుసరించి జూన్ 15 వరకు గడువు పొడిగించబడినది. వర్కర్లందరుసభ్యుల జాబితాలను రాష్ట్ర కార్యాలయానికి పంపవలెను.

మ్యునిసిపలు ఎన్నికలు కాంగ్రెసు నిరాకరణ

ఏలూరు, జూన్ 7: గత సాయంకాలం జరిగిన ఏలూరు పట్టణ కాంగ్రెసు కార్యనిర్వాహకవర్గ సమావేశంలో ప్రస్తుత పరిస్థితులందు మ్యునిసిపలు ఎన్నికలలో కాంగ్రెసు వారులు పాల్గొనుట అనుచితమని తీర్మానింపబడెను. జనరలుబాడీ మీటింగులో యీ విషయమును త్వరలోనే చర్చించవలెనని తీర్మానింపబడెను.

వేంపాడు చేనేత కాంగ్రెస్

వేంపాడు, జూన్ 11: భీమవరంతాలూకాలోని వేంపాడు చేనేత కాంగ్రెస్ సభ యీనెల 9 తే ఆయుర్వేద భిషక్ కవిసింహ నల్లా చినకోటయ్యగారి అధ్యక్షతను శ్రీయుత భీమవరం చేనేత సహకార సంఘ ప్రెసిడెంటగు తాళ్ల గంగాధరంగారి అధ్యక్షతను జరుపబడెను. ప్రస్తుతం వచ్చే నూలుపై ప్రభుత్వమువారు సగం వంతు మజూరీ తగ్గించి చేనేత వస్త్రాల ధరలు కంట్రోలు చేసేయెడల, చేనేత పారిశ్రామికులు తమ వృత్తిని నిల్పుకొనుటకై సత్యాగ్రహము చేయవలసివచ్చునని సభలో తీర్మానింపబడెను.

ఆకలి కనుగొనబడెను

మీ రక్తమును మలినపరచుచు, మంటగించిన లివరే మీ ఆకలి మందగించుటకు కారణము. మీ వైద్యుని అడిగినయెడల లివర్జెక్ సరాసరి మీ లివరుమీద పనిచేసి ఆకలిని కలిగించ కలదని చెప్పగలడు.

Livergen.



అతడు ప్రక్కలో కదిలేందుకు భయపడిపోయేవాడు

నడుము నొప్పివల్ల రాత్రిళ్లు నరకంగా ఉండేవి

కృష్ణన్ అతడిబాధ తప్పించినది

నడుమునొప్పితో బాధపడ్డవారికిమాత్రమే అది ఎంత దుర్భరమైనదో తెలుస్తుంది. వారి వ్యాధికి చికిత్స కనుక్కొన్నప్పుడు ఆపుభవర్తమానం తమలాగ బాధపడుతున్నవారికి ఆందజేసేందుకు ఆతురతపడుతారు. కృష్ణన్ ఎలాగుణమిచ్చిందో ఇతడు చెప్తాడు వినండి:—

"నాకు నడుమునొప్పి తీవ్రంగా వచ్చింది. మంచంలోపడి బాధవల్ల కదలలేకపోయాను. ఏం తినాలో ఏం చెయ్యాలో తోచేదికాదు. కృష్ణన్‌సాల్టులు తీసుకు చూడమని సలహా యిచ్చారు. వీరికి కృతజ్ఞుడను. కొద్ది మోతాదులు తీసుకోగానే ఉపశమనం కనిపించింది. ఒక పెద్దసీసా వాడినతర్వాత నడుమునొప్పి పూర్తిగా మాయమైంది. అది తిరిగి వస్తుందనే సూచన యేమాత్రమూ లేదు. ఈ భయంకర వ్యాధితో బాధపడుతున్నవారందరికీ నేను కృష్ణన్‌సాల్టులు సిఫారసుచేస్తాను."జి.ఎ.వి.

కృష్ణన్, ప్రకృతిసిద్ధమైన ఖనిజలవణముల సమ్మిశ్రణం. మీ లివరు, మూత్రపిండాలు, జీర్ణకోశాలను ఆరోగ్యపరుస్తుంది ఇదువల్ల మీ దేహంలో ప్రతి నాళంలోనూ కొత్త నెత్తురు, పరిశుద్ధమైది ప్రవహిస్తుంది. నడుంనొప్పి, కీళ్లవాతం, తలనొప్పులు, అజీర్ణం అన్నీ మిమ్మల్ని వదలిపోతవి. కృష్ణన్ సాల్టులు అందరు కెమిస్టులూ, డీలర్లూ అమ్ముతారు వెల సీసా 1-కి రు. 1/10 లు.

No B C. 2

కుష్ఠు ★ బొల్లి

గైరా మేహమచ్చలు. సెగ. సవాయి వ్యాధులకు శీఘ్రంగా చికిత్స: క్యాంబలాగు ఉచితం. జి.వి. రెడ్డి బ్రదర్సు, వి. రెడ్డి అండ్ కో. (రిజిస్టర్డు) సింగవరం, తూర్పుగోదావరిజిల్లా.

తప్పిపోయినాడు

పెండ్లివారితో తిరిగి వచ్చుచుండగా ఈ నెల 14-వ తేదీ శనివారమునాడు బెజవాడ రైల్వే స్టేషను ప్లాటుఫారము మీద నా మేనల్లుడు ముదుంబి వేంకటరంగాచారి తప్పిపోయినాడు. వయస్సు పదకొండు సంవత్సరములు. ఎరుపు చాయ. తల్లి అడుగుపడుతున్నది. అతని జాడ తెలిసినవారు దయచేసి నాకు తెలుప ప్రార్థన.

చిలకమర్రి సీతారామాచారి, (కృష్ణా టాకీస్ దగ్గిర) మంగళవారపేట, రాజమండ్రి.

కుష్ఠు

బొల్లి, సెగ, సవాయి, మొదలైన సకల మేహములకు

గ్యారంటీ చికిత్స!

క్రొత్తగా అచ్చువేయబడిన మా పెద్ద తెలుగు క్యాటలాగు 10 భాషలలో క్యాటలాగులు. యోగ్యతాపత్రములు ఉచితము.

రెడ్డి & కో., (రిజిస్టర్డు)

గోపాలపురం, తణుకు తా. గోదావరి



మహమ్మద్ ముస్తఫా మానేనుగారి పేకట్టై బ్రాండ్ జర్దా ఫ్యాక్టరీ 141, హౌరా రోడ్, హౌరా.

5

T.129



tenor

టెనార్ సిగిరెట్లు ప్రతిచోటను కుతూహలముతో ఆహ్వానించబడుచున్నవి

T.129.tel.

JAMES CARLTON LIMITED, LONDON



ముందుగా స్కూలుకును ముందుగా ఆటకును

విన్ను విద్యావంతుని గాను, విదేయుడిగాను మరియు గొప్ప వానిని గాను చేయును.

స్కూలుకి గాని, కాలేజికి గాని, ఆటస్థలముకు గాని, తిరిగి వచ్చులకు గాని, హింద్ సైకిల్ విన్ను వేగముగా తీసుకొని పోవును.

HIND India's Own

హింద్ సైకిల్సు లిమిటెడ్ వారిచే తయారు చేయబడుచున్నవి.

మదరాసు రాజధాని సోల్ ఏజంట్సు (సంస్థానములు సహా)

మిల్సు ట్రేడింగ్ కంపెని పాలకై, తిరువనంతపురం. శాఖ: 11, బ్రాడ్వే - మద్రాసు.

Edited, Printed & Published by S. Sambhu Prasad at the Andhra Patrika Press, No. 7, Thambu Chetty street, G. T. Madras.